

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సోమవారం 18-11-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

66 నుంచి నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీరు సరఫరా

రెండవపంట పూర్తిఅయ్యేవరకూ దాన్ని పంటకు సదుపాయం: శ్రీ ఎ. సి. వెల్లడి

వరద దెబ్బతిన్న ప్రాంతాల్లో 150 వేల ఎకరాలకు రెండవ పంటకు నీరు: గుంటూరుజిల్లాలో నష్టం మంత్రి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) విజయవాడ, నవంబరు 14:

నాగార్జునసాగర్ నీటిని 1966 నుంచి సాగుకు ఉపయోగించవచ్చునని, అయితే ఆ సంవత్సరం ఎంత ఆయకట్టుకు సరఫరా చేయవచ్చునో ఇప్పుడే చెప్పలేనని రాష్ట్ర నీటివనరుల శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు.

ఇటీవల వరదలమూలంగా పంట పాడైపోయిన భూములు కన్నటికీ రెండవపంటకు నీటిని సరఫరా చేయదలచినట్లు ఆయన తెలియజేశారు.

"నాగార్జునసాగర్ నీటిని ముందుగా కృష్ణా డెల్టాకు సరఫరా చేస్తారు. రిజర్వాయర్‌లో నీటిమట్టం పెరుగుదలను అనుసరించి ఎక్కువ ఆయకట్టుకు సప్లయిచేయటం జరుగుతుంది. ప్రాజెక్టు రెండవదశ పూర్తి అయ్యేవరకు కృష్ణా డెల్టాలో రెండవపంటకు నీటినీ అందజేయవచ్చు." అని ఆయనచెప్పారు. ఇదేవిధంగా ఎగువ, దిగువ సీలేరు ప్రాజెక్టుల వల్ల గోదావరి డెల్టా లాభం పొందగలదన్నారు.

ఇటీవల వరదల్లో పంటనష్టమైన భూములన్నిటికీ రెండవ పంటకు నీటిని సరఫరా చేయటం జరుగుతుందనీ అయితే కొన్ని ప్రాంతాలకు ఆలస్యంగా పంపటం సాధ్యపడదనీ అని మినహా యితర ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తామని నీటి వనరులమంత్రి తెలిపారు.

గుంటూరుజిల్లాలో లక్ష ఎకరాలకు దెబ్బ

గత రెండురోజులుగా గుంటూరుజిల్లాలో వరదప్రాంతాల పర్యటనను గురించిన ప్రస్తావించి అక్కడ సుమారులక్ష ఎకరాలకు దెబ్బ తగిలిందన్నారు. బాపట్లతాలూకాలో బాగా దెబ్బతిన్నదనటూ ఆ ఒక్కతాలూకాలోనే 30 వేల ఎకరాలపంట పూర్తిగా ధ్వంసమైపోయిందని మంత్రి చెప్పారు. అక్కడ ఒక్కగింజగూడా లభ్యంకాదన్నారు.

పొన్నూరు, బాపట్ల తాలూకాలలో సుమారు 50 వేల ఎకరాలలో వాలుగిరాకలు, 70–80 వేల ఎకరాలలో అరకాలపంట పంటనష్టమనని శ్రీ సుబ్బారెడ్డి అంచనా వేశారు.

తూర్పు, నరసరావుపేట నియోజకవర్గాల్లోని బ్రాంచెస్‌కు సంబంధించిన మరమ్మతులు జోరుగా చేస్తే సమస్యను గురించి ప్రస్తావిస్తూ ఈ సమస్యను పరిష్కరించటానికి వచ్చే వేసవి నమావేశం ఏర్పాటు చేశామనీ, రెండవ పంటకు నీటిని సరఫరా చేసే విషయం పూర్తిగా ప్రభుత్వం చేతులో ఉన్నదనీ ఆయన చెప్పారు. అదేమాట ఒక్కటికే లాభం చేకూర్చే బదులు అందరికీ మేలు చేయనప్పుడు కాదు. గోదావరి జిల్లాలో ఈ విషయం తేలిన తరువాత, కృష్ణా డెల్టాలో గూడా లోటేమన్ వద్దతిప్పి అందరికీ రెండవ పంటకు నీటిని సప్లయి చేసే సంగతి నిర్ణయం కాగలదని గూడా మంత్రి చెప్పారు.

ప్రస్తుతం కృష్ణా, గుంటూరు జిల్లాలలో రెండవ పంటకు 150 వేల ఎకరాలకు నీటిని సరఫరా చేస్తున్నారు.

సెంటో విమాన విన్యాసాలు

ఇద్దరు అమెరికన్ల మృతి

కరాచీ, నవంబరు 17: 'మిడ్‌లింకాసిర్స్'

విమాన విన్యాసాల్లో 15 వ తేదీన ఇద్దరు అమెరికన్ యోధులు మరణించారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

కరాచీకి దూరంగా సెంటో ఆధ్వర్యాన విమాన విన్యాసాలు జరుగుతున్న సందర్భంలో ఒక హెలికాప్టర్ అరేబియా సముద్రంలో కూలిపోయింది. హెలికాప్టర్‌లో మొత్తం యిద్దరుగురు ఉన్నారు. వారిలో యిద్దరు మరణించారు ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.

సెంటో కూటమిపరిధిలో ఇది చాలా పెద్ద విన్యాసం. ఇందులో అమెరికా, బ్రిటన్, పాకిస్థాన్, ఇరాన్, టర్కీలకు చెందిన 120 విమానాలు, 4000 నౌకలు, 9000 మంది మనుష్యులు, జెట్ ఫైటర్లు, జలాంతర్గాములు, డిస్ట్రాయర్లు, విమానవాహక నౌకలు పాల్గొన్నాయి.

ప్రమాదం గురించి ఎవరికీ తెల్పబడలేదు.

ఇంజన్ డ్రైవరుగా ప్రధాని నెహ్రూ

దుర్గాపూర్, నవంబరు 17: చిత్తరంజన్ రైలుఇంజన్ల కర్మాగారంలో నిన్న తొలి ఎ. సి. రైలు ఇంజన్‌కు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేసినప్పుడు శ్రీ నెహ్రూ ఇంజన్ డ్రైవర్ పాత్ర నిర్వహించారు.

రైలు ఇంజన్ లోపల చక్రవద్ద కూర్చుని శ్రీ నెహ్రూ పిడిత్రిప్పగా ఇంజన్ బయలుదేరింది. ఈ తొలి యాత్రా సందర్భంలో రైలులో కూర్చున్న ప్రయాణీకులలో రైల్వే మంత్రి శ్రీ హెచ్. సి. దాసప్ప ఉన్నారు. భారీపరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజా నాయుడు పార్లమెంటుసభ్యుడు జైపాల్ సింగ్ ఉన్నారు.

కొత్తవలస–బైలదిళ్ళ రైలుమార్గం నిర్మాణం

1966 జనవరికి పూర్తి; రామస్వామి వెల్లడి

విశాఖనుండి జపానుకు ఇనుము ఎగుమతికి సౌకర్యం

న్యూఢిల్లీ, నవంబరు 17:

కొత్తవలస–బైలదిళ్ళ రైలుమార్గ నిర్మాణం 'బాగా పురోగమించిన దశ'లో ఉన్నదని, నిర్మాణం జనవరి 1, 1966 నాటికి పూర్తవుతుందని కేంద్ర రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడిచట పత్రికా ప్రతినిధులకు వెల్లడించారు.

విశాఖపట్నం రేవునుండి జపానుకు 40 లక్షల టన్నుల ముడి ఇనుమును ఎగుమతి చేయటానికి రు 55.32 కోట్ల ఖర్చుతో 280 మైళ్ళపొడవుకల ఈ రైలుమార్గాన్ని నిర్మిస్తున్నారు.

60 లక్షల టన్నుల ముడి ఇనుమును అమ్మటానికి భారతప్రభుత్వం జపానుప్రభుత్వంతో రెండు ఒప్పందాలు చేసుకున్నది. అందులో 20 లక్షల టన్నులను జనవరి, 1964 నుండి బరిస్సా కిరిబురూ కొండలనుండి ఎగుమతి చేయవచ్చుననుకుంటున్నారు. మిగతా 40 లక్షల టన్నులను 1966 మధ్యప్రాంతంనుండి మధ్యప్రదేశ్ బైలదిళ్ళ కొండలనుండి ఎగుమతిచేస్తారు.

కిరుబురూ ముడి ఇనుమును నౌకల్లో చేర్చటానికి రు 14,58 కోట్ల ఖర్చుతో పంబల్‌పూర్–టిట్లాగర్ రైలుమార్గాలను నిర్మించారు. నిర్మాణంపూర్తయినది. వాటిపై గుడ్స్‌బళ్ళను నడుపుతున్నారు. మరో వెల్లాళ్ళల్లో ప్రయాణీకుల బళ్ళనుకూడా నడుపుతారు.

శ్రీరామస్వామి కొత్తవలస – బైలదిళ్ళ రైలుమార్గం నిర్మాణ పనులను తనిఖీచేసివచ్చారు. రైలుమార్గం దండకారణ్యప్రాంతం, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ గుండా పోతున్నది. భారత 'ఇంజనీర్ల ఆధునికమైన కృషి' అని శ్రీ రామస్వామి ఈ నిర్మాణాన్ని మెచ్చుకున్నారు.

బోకారో ఉక్కుఫ్యాక్టరీని వెంకొల్పినప్పుడు కిరిబురూనుండి 20 లక్షల టన్నుల ఇనుమును ఈ ఫాక్టరీకి మళ్లిస్తామని ఎగుమతిచేసే 60లక్షలటన్నులను బైలదిళ్ళ గనులనుండే సమకూరుస్తామని ఆయన చెప్పారు. బైలదిళ్ళలో ముడిఇనుము నిధులు 300 కోట్ల టన్నుల వరకు ఉన్నాయని అంచనా.

విశాఖపట్నంలో నిర్మించదలచిన ఉక్కుఫ్యాక్టరీకి ముడిఇనుమును చేరవేయటానికి కూడా కొత్తవలస–బైలదిళ్ల రైలుమార్గం పయోపడుతుందని ఆయన చెప్పారు.

ఈ రైలుమార్గాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని సింగరేణిగనులు లేక కామగుండానికి పొడిగించే అవకాశముందని ఆయన వెల్లడిచేశారు.

చైనా పార్లమెంటు

విదేశాంగ విధానంపై చర్చ

పెకింగ్, నవంబర్ 17: చైనా పార్లమెంటు (నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్) సమావేశాన్ని బహుశా సోమవారంనాడు లాంఛనంగా ప్రారంభించడానికి ఉన్నత స్థాయిలో సమాలోచనలు జరుగుతున్నవి.

పార్లమెంటు సమావేశం నిన్ననే జరిగిందని అధికారవర్గాలు తెల్పినవి అయితే అది లాంఛనంగా జరిగే సమావేశానికి సందిగ్ధపరిస్థితి తలుపరి ఒక ప్రకటన వెలువడింది.

కమ్యూనిస్టుపార్టీన ఉన్నత నాయకులు; ప్రభుత్వ ముఖ్యులుగల సుప్రీం స్టేట్‌సభ రెండు పర్యాయులు జరిగింది.

చైనా రిపబ్లిక్ చైర్మన్ శ్రీలియూషావుభి ప్రధాని శ్రీ చౌఎన్‌లై ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిపైన, దేశపరిస్థితిపైన, భవిష్యత్కార్యక్రమాలపైన ముఖ్య ప్రసంగాలు చేసినట్లు గతరాత్రి అధికారరీత్యా తెలియవచ్చింది. ప్రసంగ ధోరణి గురించి ఏమీ వెల్లడికాలేదు.

నేడు కక్షీయ సంప్రతింపుల మహాసభ జరుగనున్నది. చైనాలోని ప్రజాస్వామిక పార్టీల నాయకులు, కమ్యూనిస్టేతర ప్రముఖులు కూడా మహాసభలో పాల్గొంటారు.

నిన్న ఉదయం జరిగిన పార్లమెంటు 'ప్రారంభక' సమావేశంలో దాదాపు 1200 మంది డిప్యూటీలు పాల్గొన్నారు. విదేశాంగ విధానంపై చర్చ కూడ; బడ్జెట్, నిరుటి, ఈయేటి లరిలికి వధకాలు ముస్సగు వాటితో అజెండా రూపొందించారు.

ఢిల్లీకి నెహ్రూ రాక

న్యూఢిల్లీ, నవంబర్ 17: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ రాంచి, దుర్గాపూర్ చిత్తరంజన్‌లలో కార్యక్రమం పూర్తిచేసుకుని ఇవాళ ఇక్కడినుంచి విమానంలో తిరిగి వచ్చారు.

పశ్చిమరంగంలో నమష్టి వైమానిక శిక్షణ విన్యాసాలలో పాల్గొంటున్న అమెరికన్ ఎఫ్ 100 సూపర్ శాబర్ విమానం. ఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో ఇటీవల శిక్షణ విన్యాసాల ప్రదర్శన జరిగింది. విమానం సమీపాన ఉన్నవారు అమెరికన్ 356 వ టాక్టికల్ ఫైటర్ స్క్వాడ్రన్‌కు చెందిన వైమానికులు.

ఇండోనీసియా మలేసియా తాయ్ ఫిలిప్పీన్లతో సమాఖ్యకు యత్నం

బాంకాక్‌లో నాలుగురాజ్యాల విదేశాంగమంత్రుల చర్చలు: మలేసియాతో తగాదా పరిష్కారానికి మార్గం

బాంకాక్, నవంబర్ 17.

మలేషియా వివాదానికి పరిష్కారమార్గంగా, కొత్తగా ఆగ్నేయాసియా స్వతంత్ర రాజ్యాల సమాఖ్య ఒకటి ఏర్పాటుచేయాలని యోచన జరుగుతున్నవి.

ఇండోనీషియా విదేశాంగమంత్రి డా. సుభాండియో, ఫిలిప్పైన్ విదేశాంగమంత్రి శ్రీ సాల్వడార్ లోపెజ్, తాయ్ విదేశాంగ మంత్రి, శ్రీ ధనట్ ఖోమాన్ జపాన్ ఉపవిదేశాంగ మంత్రి శ్రీ తారియోఓదాలు, యీ ప్రతిపాదనను చర్చిస్తున్నారని ఫిలిప్పైన్ వర్గాలవారు తెలియజేశారు.

ఈ వారంలో కొలంబోపథకం రాజ్యాల మంత్రుల సమావేశం జరిగిన దరిమిలా ఈనాలుగురాజ్యాల సమాలోచనలు ప్రారంభమయ్యాయి. కొలంబోపథకం రాజ్యాలమంత్రుల సమావేశంలో మలేసియా తరఫున ఆదేశం ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. ఆయన ఇప్పుడు కౌలాలంపూర్‌కు తిరిగివెళ్ళారు. అందువల్ల మరొకప్రతినిధిని తిరిగి బాంగ్‌కాక్‌కు పంపవలసిందిగా కోరటంజరిగింది.

శ్రీలోపెజ్ నిన్న స్వదేశానికి తిరిగివెళ్ళవలసింది: కాని "ఈవేళ, రేపుకూడా అతిముఖ్యమైన సమాలోచనలు కొనసాగుతున్నవి కనుక ఆయన ప్రయాణాన్ని సోమవారంవరకూ వాయిదా వేసుకున్నట్లు ఆయన చెప్పారు.

ఆగ్నేయ ఆసియా స్వతంత్ర రాజ్యాల నూతన సమాఖ్యలో మలేసియానిరభ్యంతరంగా చేరవచ్చునని, ఈ సమాఖ్య ఆర్థిక, రాజకీయ, భద్రత సాంస్కృతిక రంగాలలో సహకారానికి అవకాశం కల్పిస్తుందనీ, ఫిలిప్పీన్స్ అధికారవర్గాలవారు పేర్కొన్నారు.

ఈ మూడు సమాఖ్యల, ప్రస్తుత ఆగ్నేయ ఆసియాసంస్థకు–అంత కట్టుదిట్టంగా లేని మలేసియా, తాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్ సహకార సంస్థ–మలేసియా, ఫిలిప్పీన్స్, ఇండోనీషియాలను కలిపేందుకు తలపెట్టిన "మాఫిలిండో" సమాఖ్యకు విస్తృతరూపమే.

శ్రీ ఖోమన్, ఇదివరకు బాంకాక్‌లో జపాన్ రాయబారిగా పనిచేసి, కొలంబోపథకం రాజ్యాల సమావేశానికి హాజరైన జపాన్ ప్రతినిధివర్గం సభ్యుడు శ్రీ ఓడా, మలేసియా విదేశంలో మధ్యవర్తిత్వం వెరపడానికి ప్రయత్నించినవారిలో ముఖ్యులు.

శ్రీ ఓడా రేపు కౌలాలంపూర్‌కు బయలుదేరి వెడుతున్నారు. అక్కడ మలేసియాప్రధాని టుంకు అబ్దుల్‌రహమాన్‌తో ఆయన సమాలోచనలు జరుపుతారు.

ఫిలిప్పీన్స్‌తో దౌత్యసంబంధాలు

కౌలాలంపూర్, నవంబరు 16: ఫిలిప్పీన్స్‌తో దౌత్యసంబంధాలు పునరుద్ధరించుకునే విషయంలో మలేసియా ప్రభుత్వం నేడు తుది నిర్ణయానికి వచ్చింది.

మలేసియా ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాక్, బాంగ్‌కాక్‌లో ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి శ్రీ సాల్వడార్‌లోపెజ్‌తో చర్చలు జరిపి తిరిగివచ్చిన తరువాత తాయ్‌లాండ్ చేత ఉదయం అత్యవసరంగా సమావేశమై ఈ నిర్ణయానికివచ్చింది.

"పరిస్థితులు ఇప్పుడు మెరుగుగనూ, ఆశాజనకంగనూ ఉన్నాయి. మేము ఇప్పుడు సన్నిహితులమవుతున్నాం." అని శ్రీ రజాక్ ఈవేళ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

మంత్రివర్గ నిర్ణయాన్ని నేటి మధ్యాహ్నం శ్రీ థాంట్‌ను, తాయ్ విదేశాంగ మంత్రి శ్రీ ఖోమన్‌కు తెలియజేస్తారు. ఇటీవల కొలంబో పథకం రాజ్యాల సమావేశానికి హాజరైనప్పుడు టున్ రజాక్, శ్రీ లోపెజ్‌మధ్య సమాలోచనలు ఏర్పాటు చేయటంలో శ్రీ ఖోమన్ ప్రధాన పాత్ర నిర్వహించారు.

మనిలా ప్రభుత్వంతో ఇప్పుడు కుదుర్చుకోనున్న పరిష్కారం ఇండోనీసియా సమస్యకు వర్తించదని శ్రీ రజాక్ మంత్రివర్గ సమావేశానంతరం విలేకరులకు చెప్పారు.

"ఇండోనీసియా తన ఎదుర్కోలువిధానాన్ని సరిదిద్దుకుని, ఉత్తర బోర్నియో అరణ్యాల నుంచి తన సైనిక దళాలను ఉపసంహరించుకుని, మలేసియాను గుర్తించాలన్నారు.

ట్రక్కు లోయలో పడి 14 మంది దుర్మరణం

సిమ్లా, నవంబర్ 16:

హిమాచలప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ దగ్గర స్వరఘాట్ వద్ద ట్రక్కు ప్రమాదంలో నిన్నరాత్రి 14 మందిమరణించినట్లు ఇక్కడికి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

14 మంది గాయపడ్డారు. తీవ్రంగా గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు. ట్రక్కు లోయలో పడినట్లు ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

భారత నౌకాదళం అభివృద్ధికి కృషి

విమానాలు, జలాంతర్గాములు, యుద్ధనౌకలు సమకూర్చుకొనేందుకు యత్నం

న్యూఢిల్లీ, నవంబర్ 17:

పదాతి, వైమానికదళాల పాటవాన్ని పెంపొందించటంపైనే భారతప్రభుత్వం తన దృష్టిని కేంద్రీకరిస్తున్నట్లు పైకి కన్పిస్తున్నా నౌకాదళం ఆధునీకరణకుకూడా శీఘ్రచర్యలు తీసుకొంటున్నవి.

నౌకాదళ సభ్యుల శిక్షణ కార్యక్రమం హటాహటిగా, శీఘ్రగతిని సాగుతున్నది. ఏదైన విపత్తు సంభవిస్తే ఉపయోగించడానికి రిజర్వుదళాలుకూడా ఏర్పాటు చేస్తున్నారు.

"విక్రాంత్" విమాన వాహక నౌకను 'సుపర్' జెట్ విమానాలు 'సేకరించబోవడం నౌకా దళానికి అవసరమైన సామగ్రిని చురుకుగా సమకూర్చుకొంటున్నారనడానికి నిదర్శనం. ఈ సంవత్సరాంతంలోగాని, 1964 ఆరంభంలోకాని బ్రిటన్‌నుంచి ఇవి రానున్నవి. నౌకలపై వుండే విమానాలు నడపడంలో, పైలట్‌లుగా, శిక్షణనిచ్చే నిమిత్తం గోవాలోని దాబోలిమ్ విమానాశ్రయంలో తగు మార్పులు చేస్తున్నారు. కొచిన్, కోయంబత్తూర్‌లలో కూడా విమానాలకు సహాయపడే కేంద్రాలు నిర్మించబడనున్నవి. కామన్‌వెల్త్ నౌకాదళ విన్యాసాలవరకూ భారత నౌకాదళంవారికి అధునిక సామగ్రి వినియోగంలో శిక్షణ లభించనున్నది.

జలాంతర్గాములను సమకూర్చుకొనడం విషయమై ఇంకొకవైపు ఆలోచనలు జరుగుతున్నవి. వాటి నిపుణులు బ్రిటన్‌లో ఉన్నతశిక్షణ పొందుతున్నారు. జలాంతర్గాములు సమకూర్చుకొనడం అమిత వ్యయంతో కూడుకొన్నట్టి పని. సముద్రపాయులో జలాంతర్గాముల విహారం అత్యావశ్యకమైనవున్నది.

అరకోణం, విశాఖపట్నం పట్టణాలు నౌకాదళ రక్షణ చర్యలు ఇనుమడించే చేస్తున్నారు. యుద్ధతంత్రరీత్యా వీటికి ప్రాధాన్యత నిచ్చారు.

దేశంలోనే యుద్ధనౌకలు నిర్మించడానికి, నౌకల నిర్మాణానికి కూడా కృషి జరగవలసి వున్నది. బొంబాయిలోని మజగావన్ రేవును నర్వసదుపాయాలు కల నౌకా నిర్మాణకేంద్రంగా బ్రిటన్ సహాయంతో అభివృద్ధిపరచనున్నారు.

బ్రిటన్‌లోని పెద్ద నౌకా నిర్మాణ సంస్థలో ఒకటైన వికర్స్ ఆర్మ్‌స్ట్రాంగ్ నౌకా దళానికి విమానాలు పడగల యుద్ధనౌకలు నిర్మించడంలో సహాయం చేసేందుకు పథకాలు రచకటించింది. పెట్టుబడి సమస్యలే యింకా పరిష్కారం కావలసి వున్నది. యుద్ధనౌకల నిర్మాణం రక్షణ సహాయం క్రింద రావలెనా అన్నది నిర్ణయం కావలసి వున్నది. చైనా దురాక్రమణకు దానికి సంబంధంలేదని కొందరు బ్రిటన్ ప్రతినిధులు అంటున్నారు.

నౌకా కేంద్రాల నిర్మాణానికి వచ్చేట్లు పట్టవచ్చునని, మొదటి స్థాగెట్ 1970 లోపున జరగకూడదని అనుకొంటున్నారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికకు బ్రిటన్ మైత్రీగల సహాయంతో దీనిని బహుశా చేర్చరని కూడా తెలుస్తున్నది.

పాకిస్థాన్‌కు ఫైటర్లు

అమెరికా ఆలోచనపై భారత్ ఆందోళన

వాషింగ్టన్, జనం 16: పాకిస్థాన్‌కు మరో రెండు ఎఫ్–104 శబ్దాతిగామి ఫైటర్లదళాలను సమకూర్చిపెట్టే విషయాన్ని అమెరికా ఆలోచిస్తున్నట్టు వచ్చిన వార్తలపై భారత్ ఆందోళన పడుతున్నదని 'బాల్టిమోర్‌సన్' వ్రాసింది.

మొన్న భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్‌తో చర్చించారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసిందని వార్తావ్యవహారిక వెల్లడిచేసింది.

శ్రీ నెహ్రూ మొన్న సాయంత్రం సుమారు 40 నిమిషాలసేపు శ్రీ రస్క్‌తో మాట్లాడారు. భారత్‌లోని అమెరికా రాయబారి శ్రీ బెన్నెట్ కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు.

భారత వ్యవహారాలపై సర్వ సామాన్య చర్చను జరిపామని శ్రీ నెహ్రూ తర్వాత పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు.

పరిపాలనా సంస్కరణలకు ప్రత్యేకవిభాగం ఏర్పాటు

ప్రణిపాదనపై దేశీయాంగశాఖ ఉద్యోగులసంఘం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 17:

దేశీయాంగశాఖలో పరిపాలనా సంస్కరణల విభాగం ఒకటి నెలకొల్పాలని ఆ మంత్రిత్వశాఖ గట్టిగా ఆలోచిస్తున్నది.

ఈ ప్రతిపాదనను సత్వరంగా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈ శాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథం, ప్రత్యేక కార్యదర్శి శ్రీ యల్. పి. సింగ్, ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ తిర్లోక్ సింగ్‌లను కోరినట్లు తెలుస్తున్నది.

ఉద్యోగులు ఒక సంఘంగా ఏర్పడి ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారు.

ఈ అంశాన్నే యిప్పుడు అందుబాటులో నున్న సిబ్బందిని పూర్తిగా వినియోగించుకుంటూ, యిదివరకే అందరి ఆమోదాన్ని పొందివున్న సంస్కరణలను ప్రవేశపెట్టటం యీ ప్రతిపాదనయొక్క లక్ష్యంగా వున్నట్టు కనిపిస్తుంది.

అలాంటి చర్య, సత్వర ఆర్థికాభివృద్ధి దోహదం కలిగించగల పరిపాలనా సంస్కరణలు గమనాన్ని ఉద్ధృతం చేస్తుందని భావించబడుతున్నది.

పరిపాలనా యంత్రాంగాన్ని బాగుపరచటంలో నిర్దిష్ట కార్యక్రమం అమలు జరపటానికి ఎంతమాత్రం ఆలస్యం జరగే వీల్లేదని శ్రీ నందా అభిప్రాయ పడుతున్నట్టు తెలుస్తున్నది. ఇదివరకటినుంచీ అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని సద్వినియోగ పరచాలనికనిపిస్తుంది.

పరిపాలనా సంస్కరణలను వీలైనంత త్వరలో సూచిస్తుందని భావిస్తున్నారు.

గత 60 సంవత్సరాలుగా కేంద్రంలోను రాష్ట్రాల్లోను నియమించబడిన అనేక సంఘాలు, వివిధ పరిపాలనాంశాలలోకి ప్రవేశపెట్టవలసిన సంస్కరణలను సూచించి వున్నాయి. గత 60 ఏళ్లలో 39 సంఘాలు నియమించబడివున్నాయి. వీటిలో 17, స్వాతంత్ర్యానంతరం ఏర్పాటైనవి. ఒక కార్యక్రమాల సంఘం గూడా, పరిపాలనా సంస్కరణలను గురించి యోచించివున్నది.

అంతేకాక అమోదించిన పరిపాలనా సంస్కరణలను వెంటనే ప్రవేశపెట్టటానికి పీలున్న దీయా సంఘం త్వరలో సూచిస్తుందని భావిస్తున్నారు.

పరిపాలనా సంస్కరణలను ఏ పద్ధతిలో వెంటనే ప్రవేశపెట్టటానికి వీలున్న దీయా సంఘం త్వరలో సూచిస్తుందని భావిస్తున్నారు.

గత 60 సంవత్సరాలుగా కేంద్రంలోను రాష్ట్రాల్లోను నియమించబడిన అనేక సంఘాలు, వివిధ పరిపాలనాంశాలలోకి ప్రవేశపెట్టవలసిన సంస్కరణలను సూచించి వున్నాయి. గత 60 ఏళ్లలో 39 సంఘాలు నియమించబడివున్నాయి. వీటిలో 17, స్వాతంత్ర్యానంతరం ఏర్పాటైనవి. ఒక కార్యక్రమాల సంఘం గూడా, పరిపాలనా సంస్కరణలను గురించి యోచించివున్నది.

అంతేకాక అమోదించిన పరిపాలనా సంస్కరణలను వెంటనే ప్రవేశపెట్టి, తద్వారా సమాజానికి ఎన్నో ఫలితాలు సాధించాలని దేశీయాంగశాఖ యత్నిస్తున్నట్టు గూడా అయన సూచిస్తున్నారు.



అజ్ఞాత వీరులు

బెదురు బెదురుగా కళ్లు మెచ్చుకుంటూ కుప్పిగంతులు చేసే మీసాల చిన్నతెల్ల ఎలుకలు చూచుటకు అల్ప ప్రాణులు...కాని పరిశోధనాగారములలో రోగముల నిర్మూలనకై జరిగే యుద్ధములో అవి అజ్ఞాత వీరులు!

రసాయనిక శాస్త్రజ్ఞులు పరిశోధనలు జరిపి ఒక కొత్త మందును కనిపెట్టగానే జీవ శాస్త్రజ్ఞులు ఆ మందును తెల్లని చిన్న ఎలుకలవంటి వాటిమీద దాలపాట్లు జాగ్రత్తగా పరీక్షచేసి అది మనుష్యులు వాడుటకు పూర్తిగా నిరపాయమైనదని నిశ్చయపరుస్తారు. ఇలా ఒక మంచిమందు కనుగొనేముందు వేలకొలది మందులు పరీక్షచేసి వాటిని పనికిరావని వదలివేయవలసివచ్చును.

పరిశోధనా కేంద్రములో రోగమును ఎదుర్కొనుటకు మరియు బాధను నివారించుటకు శాస్త్రజ్ఞులు కొత్త మందులను కనుగొనుటలో నిమగ్నులై యున్నారు. దాని ఫలితముగా అనారోగ్యముయొక్క సమస్యలెన్నో నేడు పరిష్కారమవుతున్నాయి. రోగమును ఎదుర్కొనుటకు పరిశోధనాగారములలో జరిగే అంతులేని యుద్ధములో తెల్ల ఎలుకలవంటి ఎందరో వీరులు పాల్గొంటున్నారు!

కొంటాయికి యిరవై మైళ్ల దూరములో నున్న గోరెగాం వద్ద సీబా యొక్క లిమిటెడ్.

సమాచార శాఖ, సీబా లిమిటెడ్, బొంబాయి

SCI

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: స్ట్రీట్ స్ట్రీట్ హౌస్, 4 వ అంతస్తు, దిన్‌షావాచారోడ్, బాంబే-1.
మద్రాసు-నాగపట్నం/స్ట్రెయిట్స్

t.s.s. **'స్టేట్ ఆఫ్ మద్రాస్'**

తేది 20-11-63న మద్రాసు నుండియు, తేది 21-11-63న నాగపట్నం నుండియు సైగోనాకు బయలుదేరును. మద్రాసులో నౌక దిగుకు యేర్పాట్లు ఉ॥ 11 గంటలకు నార్తు క్వేయందు ప్రారంభమగును. నౌక సా॥ 4 గంటలకు రేవువదలును. ఆదివం మద్రాసులో మ॥ 2 గంటలకు తర్వాత వైద్య పరీక్షకు హాజరగు ప్రయాణీకులు, నౌకలో ఎక్కు లాంఛనములకు లంబ్యంగా వచ్చినవారగుదురు. కాన ఈ ప్రయాణమునకు అనుమతింపబడరు. ఏజంట్లు:
కే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

వర్గప్రకటనలు

మద్రాసు ప్రభుత్వము, మద్రాసు

మద్రాసు ప్రభుత్వమునకు **1964-65** సంవత్సరమునకు బట్టలు కుట్టు దుస్తులు సప్లయి చేయుటకు టెండర్లు:-

కొంతమంది ప్రభుత్వ నౌకర్లకు కావలసియున్న సాధారణమైనట్టి చెప్పని దుస్తులు కుట్టుటకు మరియు సప్లయి చేయుటకు నీలుచేసిన టెండర్లను కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్, మింట్‌బిల్డింగ్స్, మద్రాసు-1. వారిచేత **16** డిసెంబరు **1963** తేదీ మధ్యాహ్నము **1** గంటల వరకు అందుకొనబడును. కవర్లమీద "1964-65కు బట్టలు కుట్టుటకు, దుస్తులు సప్లయిచేయుటకు టెండరు" అని వ్రాసి, కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్, మింటు బిల్డింగ్సు, మద్రాసు-1. వారి అడ్రసుకు పంపవలెను. టెండర్లు అదే దినము అనగా హాజరుకాగోరే టెండరర్ల యెదుట (1963 డిసెంబరు 16 వ తేది) మధ్యాహ్నము 3 గంటలకు తెరువబడును. బట్ట నమూనాలు కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్, మద్రాసు-1, వారి ఆఫీసు దగ్గిర చూడవచ్చును.

కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్,
మద్రాసు-1.

మచిలీపట్నం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద ఉదహరించిన పేరెలు, జాకెట్లు కుట్టుటకు సప్లయిచేయుటకుగాను నీలు చేసిన టెండర్లు ది. 29-11-63 వ తేదీ సాయంత్రం 3 గం. వరకు మునిసిపల్ కమీషనరు గారిచేగాని లేక వారిచే అధికారమీయబడిన వారిచేగాని మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. ఆ దినమునే సాయంకాలము 3-30 గంటలకు అదే హాజరయిన టెండరుదారుల యెదుట టెండర్లు తెరువబడును. అర్జీదారులు చేసినమీదట టెండరు షరతులయివ్వబడును. ప్రతి టెండరుకు రూ. 200 లు. టెండరు డిపాజిట్టు చెల్లించవలెను.

1. అడకానిటరీ పనివారలకు:-
   1. గ్యారంటీగల వివిధరంగుల చీరెలు. 40 నెం. 7 గ. 45" 250 చీరెలు.
   2. గ్యారంటీగలవివిధరంగుల జాకెటుగుడ్డ 40 నెం. 45 అం॥వెడల్పు 200గ॥
2. మోగశానిటరీ పనివారలకు:- నెం. 40,లో 7 గ.వెడల్పు వంచెలు 220 54 అం. వెడల్పు
3. మంత్రసానులకు:
   1. తెలుపువాయిల్ చీరెలు-6గ॥18చీరెలు
   2. జాకెటు గుడ్డ బెన్జి 18 గ.
4. ఆయాలకు:-
   1. నేత చీరెలు 40 నెం. 7గ. 45 అం. వెడల్పు నలుపు లేక ఎరుపు రంగును అంచు. 10 చీరెలు
   2. జాకెటు గుడ్డ మెట్టూరు మల్లు. 10 గజములు.

రంగు గట్టిదిగా యుండవలయును.

(సం.) బి. వి. గోపాలరావు,
కమీషనరు-రెవెన్యూ
మునిసిపల్ ఆఫీసు, మచిలీపట్నం 11-11-63

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

K2 కాంట్రాక్టు-కాలవ్యవధి పొడిగింపు

"ఏరువసీలేదు-రోడ్డు గూడెం 220 కే.వి. లైన్ రిపేరులో అడవి నరికి, చెట్లు తొలగించి శుభ్రపరుచుటనికి" సంబంధించినటెండర్లు ఆందుకొనుటకై మొదట ప్రకటింపబడిన ఆఖరు తేది 20-11-63న ప్రస్తుతము 2-12-63 తేది మధ్యాహ్నము 3 గంటల వరకు పొడిగింపబడినది. టెండర్లు తేది 2-12-63 మ॥ 3-30 గంటలకు తెరువబడును.

ఒక్కొక్క రీచికి సంబంధించిన టెండరు సెట్లు కాపీలు కావలసినవారు ఒక్కొక్క రీచికి, ఒక్కొక్కదానికి రు. 3-06 (మూడు రూపాయలు. అరువయారూపైసలు మాత్రము)ఎం. ఓ. ద్వారాగాని, స్వయంగా రొకము చెల్లించిగాని 25-11-63 తేదీవరకు సూపరింటెండింగ్ ఇంజినీర్, టి. ఎల్.సి. సర్కిల్, 2/440, సుబేదారి, హనుమకొండ (వరంగల్లు) జిల్లా వారి ఆఫీసుసందలి చీఫ్‌లెకౌంటెంటు ద్వారా పొందవచ్చును. టెండరు పెట్టుకు చెల్లించిన ఖరీదు యేస్థితిలోగాని తిరుగు జమ యివ్వబడదు.

మీర్ అహమ్మద్ హుసేన్ ఖాన్,
సూపరింటెండింగు. ఇంజనీరు,
టి.ఎల్. సి., సర్కిల్, వరంగల్లు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అ బ్ స్ట్రా క్ట్

ధర్మాదాయ సంస్థలు-కృష్ణా జిల్లా-విజయవాడ తాలూకా-విజయవాడ టౌను నందలి శ్రీ చెల్లంరాజు శేషయ్యగారి సత్రము-ప్రాథమిక నోటీసు జారీ చేసిన తరవాతరం-ఆక్షేపణలు దాఖలు కానందున-హెచ్.ఆర్.& సిఇ చట్టము యొక్క నిబంధనల అనుసరించి జేయుటకై అభరు ప్రకటన జారీ చేయుట.

హోమ్ (ఎండోమెంట్స్-I) డిపార్టుమెంటు
G. O, Ms. No. 1693/11-9-63.

ఈ క్రింది వానిని చదువవలెను:

(1) G. O. Ms. No. 1257 హోమ్/10-7-62

(2) కమిషనర్ H. R. & C.E. (A) Deptt. Lr-No. 488/62/5 27-5-63

(3) బోర్డ్ ఆఫ్ రెవిన్యూ Ref. No. 3142/63/1/17-1-63

ఆర్డరు

ప్రభుత్వమువారు తమ G.O.Ms.No. 1257 హోమ్ తేది 10-7-1962 గల ఉత్తరవుద్వారా 1951, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము) హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టములోని సెక్షన్ 3 సబ్‌సెక్షన్ (1) ప్రకారము ప్రకటనచేస్తూ, సదరు ప్రకటనలో కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా, విజయవాడ టౌనునందలి "శ్రీ చెల్లంరాజు శేషయ్యగారి సత్రము" అని పిలువబడే ధర్మాదాయ సంస్థకు సదరు చట్టమును, చట్టము ననుసరించి చేసిన నిబంధనలను వర్తింపజేయు నుద్దేశ్యము కలిగి యున్నామని యు తెలియపరుస్తూ, ఈ సంస్థ విషయములో అనక్తిగల వ్యక్తులందరినుండి, వారికి ఎట్టి ఆక్షేపణలైన ఉన్నయెడల 10-10-1962 తేది ఆంధ్రప్రదేశ్ హోమ్ డిపార్టుమెంటు సెకండ్ శాఖ టరీ వారిచే అందుకొనబడేటట్లు పంపవలసినదిగా కోరియుండిరి.

తే 10-10-62 ది లోగా యెట్టి ఆక్షేపణలు అందలేదు. కావున హెచ్. ఆర్. & సి. ఇ. (పరిపాలన) శాఖ కమీషనరు వారు మరియు రివిన్యూబోర్డు వారు అభరు నోటిఫికేషన్ జారీ చేయవలసినదిగా శిఫార్సు చేసియున్నారు.

ఈ సంస్థ ప్రస్తుత ట్రస్టీ దానిని సక్రమముగా నిర్వహించుటలేదనియు, కాన సదరు సంస్థయొక్క సంక్షేమము దృష్ట్యా, 1951, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము) హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టమును, మరియు సదరు చట్టం ననుసరించి చేయబడిన నిబంధనలను సదరు సంస్థకు వర్తింపచేయుట అవసరమని ప్రభుత్వమువారు భావించి యున్నారు. సదరు అభిప్రాయము ననుసరించి పై చట్టముయొక్క నిబంధనలన్నియు, దాని ననుసరించి చేయబడిన నిబంధనలన్నియు కృష్ణా జిల్లా విజయవాడతాలూకా-విజయవాడ టౌను నందలి "శ్రీ చెల్లంరాజు శేషయ్యగారి సత్రము" అని పిలువబడే ధర్మాదాయ సంస్థకు వర్తింప చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారు.

ఈ ఉత్తర్వులకు జతపర్చియున్న నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ గజెటులందు ప్రకటింపబడును.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరువారి ఆర్డరుప్రకారము, వారి పేరుతో)

గురుదాస్,
ప్రభుత్వ డిప్యూటీ శాఖాధికారి,

అనుబంధ నోటిఫికేషన్

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా, విజయవాడ టౌనునందలి "శ్రీ చెల్లంరాజు శేషయ్యగారి సత్రం" అని పిలువబడే ధర్మాదాయ సంస్థ పరిపాలనయందు ఈ క్రింద పేర్కొన్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారికి విన్నపములు వచ్చినందునను,

సదరు ధర్మాదాయ సంస్థ సక్రమముగా నిర్వహింపబడుట లేదని నమ్ముటకు ప్రభుత్వమునకు తగిన కారణములు వున్నందునను,

1951, హిందూమత, ధర్మాదాయసంస్థల చట్టము (అక్టు XIX ఆఫ్ 1951) సెక్షన్ 3, సబ్‌సెక్షన్ (1) యొక్క నిబంధన ననుసరించి, యిదివరకే ఒకనోటీసు ప్రకటింపబడి యున్నందునను,

సదరు నోటీసు ననుసరించి, ప్రభుత్వమువారికి ఎట్టి ఆక్షేపణలు దాఖలుకానందునను,

సదరు ధర్మాదాయసంస్థ సక్రమనిర్వహణ విషయమై, 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టము (అక్టు XIX ఆఫ్ 1951) మరియున్నూ సదరు చట్టము ననుసరించి చేయబడిన నిబంధనలున్నూ యీ సంస్థకు వర్తింపచేయుట అవసరమని ప్రభుత్వమువారు భావించి యున్నందునను,

అందుచేత, ఇప్పుడు, పై నట్టి ముయొక్క సెక్షన్ 3, సబ్‌సెక్షన్ (1) ననుసరించి పొందిన అధికారమును నువయోగించుచూ, ఆంధ్రప్రదేశ్ గవర్నరు సదరు చట్టము యొక్క నిబంధనలన్నియు, మరియు సదరు చట్టము ననుసరించి చేయబడిన ఇతర నిబంధనలన్నియు, యీ ధర్మాదాయ సంస్థకు యీ నోటీసుద్వారా వర్తింపజేయుచున్నారు.

షెడ్యూలు

1. 1938 ఏప్రిల్ 19 వ తేదీగల ట్రస్టు డీడ్‌నందలి బి. మార్కు షెడ్యూలునందు గుర్తింపబడియున్న ఆస్తులలో, తటవర్తి గ్రామమునందలి భూమి మాత్రము సత్రము యొక్క స్వాధీనానుభవములో వుంటూన్నది. ఇతర ఆస్తులు, అనగా వలివర్తిపాడు గ్రామములోని భూమియు, గుడివాడ టౌనునందలి యిళ్లు, యిళ్ళ స్థలములు, సత్రము లెఖలలో చూపుడు చేయబడినవి. ఈ ఆస్తులు యెలా పోయినవో లేక అవి పోయిన పరిస్థితులుగాని అవి సత్రము ఆస్తులనుండి యెప్పటినుండి విడిపోయినవో, లోగడ ట్రస్టు మేనేజరుద్వారా గాని, ప్రస్తుతపు మేనేజరుద్వారాగాని, ట్రస్టీద్వారాగాని యెట్టి సమాధానములు చెప్పబడలేదు.

2. సత్రమునకుగల, చరస్తిరాస్తులతెలుపు రిజిష్టరు యింతవరకు వ్రాసియుంచలేదు.

3. సత్రమునకు చెందిన అనేక పాత్రలు పోవుటకు తగుమైన కారణములు చూపబడలేదు, మరియు ప్రస్తుతపు మేనేజరు, పస్తములన్నింటిని రాబట్టుటకు తగుమైన చర్యలకు పస్తముతెస్తున్నాడు.

ఏటా రు 10 కోట్ల విదేశీద్రవ్యం పొదుపు

చిత్తరంజన్ ఫ్యాక్టరీ మేనేజర్ వెల్లడి

చిత్తరంజన్, నవంబరు 16: చిత్తరంజన్ (పశ్చిమబెంగాల్)లో ఆవిరి రైలింజన్లను తయారుచేయటంవల్ల ఏడాదికి రు10 కోట్ల విదేశీద్రవ్యం పొదుపు అవుతున్నదని కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ ఆర్. కృష్ణస్వామి నిన్న ఇక్కడ పత్రికావ్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఫ్యాక్టరీని 1948లోనిర్మించారు. 1950 నుండి ఇంతవరకు ఫ్యాక్టరీ 15,000 రైలింజన్లకు పైగాతయారుచేసింది. ఫ్యాక్టరీ కేంద్ర రైల్వేశాఖకు 21 డి.సి. విద్యుత్ రైలింజన్లను తయారుచేసింది. వీటివల్ల సుమారు 1 కోటి విదేశీద్రవ్యం మిగిలిందని జనరల్ మేనేజర్ తెల్పారు.

కనబడుటలేదు



శ్రీ ముమ్మడిశెట్టి వెంకటసుబ్బయ్య BA, District Co-operative Audit Officer, కాకినాడలో పనిచేయుచుండి తేది 30-10-63 మొదలుకొని ఇంతవరకు కనిపించుటలేదు. ఆయన జాడ తెలియచేసినవారికి రు. 50/- బహుమతి యివ్వబడును. వారి కుటుంబము చాలా చింతలో యున్నారు.

(Sd) M. V. Satyanaraya,
C/o గోపుగుంట వరసింహం శెట్టి,
Phone 27. Kavali. Nellore Dt.

లోగడ మేనేజరుపై తీసికొనక వదలివేసెను,

4. లోగడ మేనేజరైన కీ॥ శ్రీ॥ కృష్ణమూర్తిగారి స్వంత ఆస్తుల లెఖలతో 1938 నుండి 1944 వరకు సత్రము లెఖలు కలిసి పోయియున్నందున సత్రమునకు 1938 నుండి 1944 వరకు ప్రత్యేకముగా జమా ఖర్చు లెఖలు వ్రాసియుంచలేదు. అందుచేత శ్రీ పై. హరినారాయణ, ఆకాలమునకు సత్రమునకు చెందిన సరియైన ఆదాయ, వ్యయములను తెలుపలేకున్నారు.

5. 1944 నుండి 1954 వరకు, ఎస్టేటు మేనేజరు శ్రీ పై. హరినారాయణ సత్రముయొక్క ఆదాయ వ్యయములకు ప్రత్యేకముగా లెఖలు వ్రాసియుంచిరి. వాని వానికి అధికమైన వివరములు, పేర్లు, తెల్పక్కర్లు లేవు.

6. సత్రమునకు చెందిన తటవర్తి గ్రామములోని 6.94 మాగాణి భూములను, అంతరంగిక సంప్రదింపుద్వారా పాలుకు 60 బస్తాల రాబడిమీద యిజారాకు యివ్వబడినది. ఇందువలన ఒకా సంస్థకు అనవసరముగా నష్టము తెచ్చిపెట్టబడినది.

7. సత్రమునగల ఆదన లొఖమొత్తములు గుర్తింపబడిన యే బ్యాంకిలోనైన, డిపాజిట్టు చేయబడనందున 1940 నుండి 1954 వరకు మిక్కిలిగా వడ్డీ నష్టము యేర్పడినది.

8. 1945-46 సంవత్సరము లెఖలకు ఆదాయవ్యయ వివరాలు స్పష్టంగా చూపలేదు.

9. 1946-47 సంవత్సరములో సత్రం లెఖలలో రు. 1500/- ధర్మకర్తకు బుణముగా చెల్లింపబడ్డట్లు వ్రాయబడియుండి, ఆటుపై సదరు బుణమును నేటివరకు వసూలు పర్చియుండలేదు.

10. సత్రము బిల్డింగులు మరమత్తులకై 1947-48 లో రు. 1000/-, 1948-49 లో రు. 500-5-0, 1949-50 లో రు. 1701-2-0, 1950-51 లో రు. 1690-15-0, 1952-53 లో రు. 5000-0-0 లు మొత్తము రు. 9892-6-0 ఖర్చు పెట్టబడినట్లు లెఖలలో చూపుడియున్నది. కానీ యీ మరమత్తులకు యెస్టిమేటున్నుగాని, చెక్ మెజర్‌మెంటున్నుగాని, వౌచర్లుగాని లేవు.

11. పై మొత్తములన్నియు సత్రములో కాపురమున్నవారికో, లేక లోగడ మేనేజరు యొక్క అల్లునికో సత్రము బిల్డింగులు మరమత్తుల క్రింద పెద్ద పెద్ద మొత్తముగా యివ్వబడినవి. వారికి చెల్లించినట్లు చూపబడిన మొత్తములు జమాఖర్చు వివరములు-పుచ్చుకొన్నట్లు లేదు. మరియు వారు మరమత్తుల క్రింద నిజముగా ఖర్చుపెట్టినట్లు చూపిన లెఖలకుకూడా సరియైన వివరాలు లేవు.

12. 1951-52లో రు.134-1-0, 1952-53 లో రు. 1163-5-0, 1953-54 లో రు. 1273/- అను తటవర్తి గ్రామములోని భూముల మరమత్తులకు ఖర్చు అయినట్లు లెఖలు చూపుచున్నవి. ఈ మొత్తములు పుచ్చుకొన్నవారినుండి సరియైన రశీదులు లేవనుచు, పై పెద్ద మొత్తములు వరుసగా ప్రతియేడాది భూముల మరమత్తులకై చెల్లించినారా అనే విషయము అనుమానాస్పదముగా నున్నది.

13. ఫౌండర్ ట్రస్టీ తరపున యీ సత్రము మేనేజరుగా శ్రీ పై. హరినారాయణ పనిచేస్తుండినప్పుడు సదరు సత్రము క్యాష్ బ్యాలెన్స్ రు. 200/- తనవద్ద వుంచుకొనియుంటూ, ఈనాటికిన్ని ఆ మొత్తము తిరుగు జమ కట్టలేదు.

14. నీటికిన్ని బిల్డింగు ఆస్తులుగాని, సత్రము భూములుగాని బహింగవేలములో ట్రస్టుకు లాభదాయకముగా, ఇజారాకు యివ్వబడుట లేదు.

15. మొదటినుండి నేటివరకు సత్రము లెఖలు, యెవ్వరుగాని ఆడిట్ చేయించలేదు.

16. లోగడ మేనేజరుగా పనిచేసిన కాలములోని లెఖలకు ఆయనవద్ద సరియైన వివరములు తీసికొనుటకు ప్రస్తుతపు మేనేజరు యెట్టి చర్యలు తీసికొనక ఆలస్యము చేస్తూ ట్రస్టుకు నష్టముతెస్తున్నాడు.

త్రివర్ణతరంగం

విశ్వవిద్యాలయ పోటీలు:

ఆంధ్ర బాస్కెట్ బాల్ జట్టు ఎన్నిక

వెంకటరామరెడ్డికి కెప్టెన్‌గిరి

కాకినాడ, నవంబర్ 16: చిదంబరంలో నవంబర్ 23-వ తేదీనుంచి 26-వతేదీవరకు జరిగే దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీలకు శ్రీ ఎ. వెంకటరామిరెడ్డి కెప్టెనుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు ఎన్నికైనది.

11,12,13 తేదీలలో ఆటయల్ పోటీలు జరిగిన మీదట ఎన్నికైన టీము వివరమిది:

శ్రీయుతులు ఏ. వెంకటరామరెడ్డి (రంగరాయవైద్య కళాశాల, కాకినాడ), కె. ఎస్. వి. ప్రసాద్ (గుంటూరు వైద్య కళాశాల). ఆర్. రంగారావు, సి. స్టాలిన్ (ఉభయులు రంగరాయ వైద్యకళాశాల విద్యార్థులు), డి. వెంకటేశ్వర్లు శ్రీనివాసమూర్తి, పి. సాంబశివరావు (ముప్పురు గుంటూరు హిందీ కాలేజివిద్యార్థులు), ఈశ్వరప్రసాద్ (గుంటూరు వైద్యకళాశాల), ఎన్. కృష్ణారావు (గవర్నమెంట్ కాలేజి, శ్రీకాకుళం), సూర్యనారాయణ (సి. ఆర్. ఆర్. కాలేజి, ఎలూరు).

స్టాండ్‌బైలు: సి. సోమసుందరరెడ్డి (కాకినాడ), పి. రమణరావు (ఏలూరు), జి. ఎస్. వి, మూర్తి (కాకినాడ), ఎస్. కె. బి. ఆర్ శాస్త్రి (కాకినాడ).

రంగరాయ వైద్యకళాశాల వ్యాయామాధ్యాపకులు శ్రీ వి. ఎస్. ఎస్. మూర్తి ఈ జట్టుకు మేనేజర్‌గా, శిక్షకునిగా వ్యవహరిస్తారు.

గుంటూరు బాడ్మింటన్ కార్యకర్తల ఎన్నిక

భవనారాయణకు జిల్లాజట్టు నాయకత్వం

తెనాలి, నవంబరు 12: గుంటూరుజిల్లా బాల్ బ్యాట్‌మెంటన్ సంఘ సర్వసభ్య సమావేశము 10 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెనాలి ఎన్. బి. కోటేశ్వర్రావు డాక్టరు చంద్రవరాళి సత్యనారాయణ అధ్యక్షతను జరిగినది. నూతన కార్యవర్గమునకు అధ్యక్షులు డాక్టర్ చంద్రవరాళి సత్యనారాయణరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. సి శాస్త్రి పి. హెచ్. పాండురంగారావు, పత్రి వెంకటరావు యం. రాధాకృష్ణమూర్తి సి. హెచ్. శోభనాద్రి, కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, సహాయకార్యదర్శిగా యంసుబ్రహ్మణ్యశాస్త్రి; కోశాధికారి నందగిరి నరసింహారావు ఎన్నికైనారు.

నవంబరులో వెల్లూరులో జరుగు ఆంతర్ జిల్లాటోర్నమెంట్సులో పాల్గొనుటకు గుంటూరుజిల్లా టీముకు డి. భవనారాయణ కేప్టెన్‌గా యస్. యల్. నారాయణ కె. ఉమామహేశ్వరరావు శ్రీ తోటసుబ్బారావు ఎస్. నారాయణస్వామి యం చిట్టిభర్తి పూడిరామారావు సభ్యులుగా ఎన్నికైనారు.

బాలురటీముకు యం. ఉదయకుమార్ రవీంద్రకుమార్ జానకిరాం శ్రీ నిరాసనాన్న ఎ. దాశరథి షణ్ముఖశాస్త్రి ఎన్నికైనారు. పై రెండుటీములకు మేనేజరు శ్రీ టి. అవధాని. (స్వ. వి)

తూర్పుగోదావరి తపాలా సిబ్బంది ఆటల పోటీలు

రాజమండ్రి, నవంబర్ 13;

తూర్పు గోదావరిమండల తంతి తపాలా సిబ్బంది అష్టమ వార్షిక క్రీడా-సాంస్కృతిక వినోదోత్సవాలు, 10 వ స్థానిక సాయుధ పోలీసు విన్యాస మైదానంలో-జిల్లా సెషన్సు జడ్జి శ్రీ బి. ఎస్. రామమోహనరావుగారిచే ప్రారంభించబడినవి.

సాయంత్రము విక్రమపోలీలో, జిల్లా కలెక్టర్ డాక్టర్ వేపా రామకృష్ణ అధ్యక్షతను వార్షికోత్సవసభ జరిగింది.

తూర్పుగోదావరి మండల తపాలాశాఖ సీనియర్ సూపరింటెండెంటు శ్రీ మీర్జా కైజరు బేగ్ (ఉత్సవ నిర్వహణ సంఘానికి మండల సంయోజక అధ్యక్షులు) స్వాగతోపన్యాసమిచ్చారు.

కలెక్టర్ డాక్టర్ వేపా రామకృష్ణ తమకు తొలిపలుకులలో- పురాతన మ్యూనిషన్ శాస్త్రనేర్పు అయిన తమను యీ తంతితపాలా శాఖ క్రీడోత్సవ సభకధ్యక్షత వహించమనడం తమకెతో ఆనందదాయకమైన దన్నారు. మనజాతి నిర్మాణములో తపాలాశాఖ చేసినపని వంటిదని అభివర్ణించారు. ప్రసంగంలో భారత తపాలా నిర్వహణశాఖ పాల పురాతనమైనదనీ మూటపది సంవత్సరాలుగా దినదినాభివృద్ధిజెందుతూ యిప్పటికి 70 వేల తపాకార్యాలయాలతో నిత్యము ప్రజాసేవచేస్తున్నదనీ, భారతదేశంలోని ప్రభుత్వనిర్వహణ శాఖలన్నింటిలోనూ (కేంద్రమూ రాష్ట్రమూ విభేదంలేకుండా) ప్రజాసేవ సక్రమంగా నష్టంగా చేస్తూవున్నది తపాలాశాఖయేనని అభినుతించారు.

జిల్లాజడ్జి శ్రీ రామమోహనరావు ప్రసంగంఅనంతరం కలెక్టరు సతీమణి శ్రీమతి వందర్‌వేపా, వేర్వేరు పోటీలలో ప్రతిభా ప్రదర్శించినవారికి బహుమతి ప్రదానం చేశారు. 'ఒథెల్లో' ఏకాంకిక ప్రదర్శన 'ఇదేమిటీ' తెలుగునాటిక ప్రదర్శన ప్రశంసనీయంగా జరిగినవి. అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు. (స్వ. వి)

ఐదవ ఫ్లాటూనుకు ఛాంపియన్ షిప్

పశ్చిమ గోదావరిజిల్లా పోలీసు పోటీలు

ఏలూరు, నవంబరు 12: గత శనివారం జిల్లా పోలీసు మైదానంలో జరిగిన జిల్లా పోలీసు ఆటల పోటీలలో ఈ క్రిందివారు గెలుపొందారు:

రిజర్వు పోలీసు దళంలో పోటీలు:
గోళం విసరడం:—ఎం. రామారావు.
దూరం దూకడము:—బి. జార్జి.
800 మీటర్ల పరుగు:—పి. పురుషోత్తం.
హర్డిల్స్, స్టెప్, జంప్:—బి. జార్జి.
ఎత్తు దూకడము:—బి. సత్యానందం.
4 400 మీటర్ల పరుగు:—నెంబరు 5 ప్లాటూన్.
హామర్ విసరుట:—బి. నరసింహులు.
డెస్కస్ విసరుట:—ఎం. రామారావు.
జావలిన్ విసరుట:—ఎం. సుందరరాజు.
పోల్ వాల్టు:—జె. శిమ్యుయిల్.
100 మీటర్ల పరుగు:—బి. జార్జి.
200 మీటర్ల పరుగు:—బి. జార్జి.
మోకు లాగుట:—నెంబరు 2 ప్లాటూన్.
రైఫిల్ షూటింగ్:—నెం. 1 రు ప్లాటూన్.

ప్రథమచికిత్స:—నెం. 3 రు ప్లాటూన్.

మొత్తం వ్యాయామ క్రీడలలో ఛాంపియన్ షిప్పు బహుమానం నెంబరు 5 ప్లాటూన్‌కు లభించినది.

తాలూకా పోలీసు దళములలో పోటీలు:
డ్రిల్లు పోటీ:—ఏలూరు డివిజన్.
గోళము విసరుట:—అవు. పుల్లయ్య.
దూరం దూకుట:—కె. సీతారామస్వామి.
100 మీటర్ల పరుగు. (1)కె. శీతారామస్వామి, (2) ఎస్. నాగభూషణం, ఎత్తు దూకుట: బి. సూర్యనారాయణ, 200 మీటర్లు పరుగు: (1) కె. శీతారామస్వామి, (2) ఎస్. నాగభూషణం, 100 మీటర్ల హర్డిల్ పందెము, (1) సత్యం భాస్కర్. 400 మీటర్లు పందెము: (1) కె. శీతారామస్వామి, (2) ఎస్. నాగభూషణం, 800 మీటర్ల పందెము, (1) ఎస్. నాగభూషణం. (2) కె. శీతారామస్వామి, 4 × 100 మీటర్ల రిలే పందెము, (1) ఏలూరు సబ్ డివిజన్, పోలీస్ ఇన్స్పెక్టర్ల పరుగు పందెము. బి. వెంకట్రావు, మోకు విచిత్ర వేషము లాగుట. ఎస్. వీర్రాజు— ఏలూరు సబ్ డివిజన్ మస్కెట్ ఫూటింగ్, నరసాపురం సబ్‌డివిజన్, ప్రథమ చికిత్స. (1) ఏలూరు సబ్‌డివిజన్, (2) నరసాపురం సబ్ డివిజన్ పోటీల మొత్తం మీద ఛాంపియన్ షిప్పు బహుమానం. ఏలూరు సబ్‌డివిజన్‌కు లభించింది.

బాలురకు, అతిథులకు, గుమాస్తాలకు పోటీలు జరిగినవి.

బహుమతులు జిల్లా సూపరింటెండెంటు సతీమణి శ్రీమతి కృష్ణవేణిరెడ్డి పంచిపెట్టారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఎం. వెంకట రమణారెడ్డి గారు ఆంధ్రప్రదేశ్‌లోని పోలీసు దళము సమర్థతలోను, ప్రతిభలోను, ఏ ఇతర రాష్ట్రమునకూ తీసిపోదన్నారు.

అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. వాయిడ్, గత నెలలో ఏలూరులో సంభవించిన వరదల ప్రమాద సందర్భంలో, కొలది జీతము తీసుకునే పోలీసు భటులు అహోరాత్రాలు, గుండెలోతు నీళ్ళలో, ప్రమాదకర పరిస్థితులలో నిలబడి, పౌరులను రక్షించడంలో, ప్రదర్శించిన వారి క్రమశిక్షణ, సేవాసిరతి, అసమానము, అపురూపము యైనవనీ, వారి ప్రవర్తన పౌరులందరికీ గర్వకారణమనీ అన్నారు.

ఏలూరు డిప్యూటీ సూపరింటెండెంటు వందన సమర్పణ చేశారు. కొవ్వూరు డిప్యూటీ సూపరింటెండెంటు వెంకటేశ్వర రావు పోటీలకు ప్రత్యక్ష వ్యాఖ్యానాలు చేశారు. (స్వ. వి)

ప్రణాళికా సలహా సంఘం సమావేశం

హైదరాబాద్, నవంబరు 16: ప్రణాళికా సలహా సంఘం సమావేశం నవంబరు 21 వ తేదీ మధ్యాహ్నం 3-30 లకు సచివాలయంలో జరుగుంది.

కృష్ణాలో పత్తి పంట

ఈ ఏడాది 10 వేల ఎకరాల సాగు

విజయవాడ, నవంబరు 17:—పాడుగు పిండరకం పత్తిపంటను అభివృద్ధిపరచే కార్యక్రమం క్రింద ఈ ఏడాది కృష్ణాజిల్లాలో సుమారు 10 000 ఎకరాలకు పత్తిపంట క్రిందికి తెస్తారు.

జిల్లా వ్యవసాయాధికారి, కృష్ణా, నిన్న ఒక ప్రకటన జారీ చేశారు.

పొడుగు రకమైన సముద్రదీవుల పత్తిని పండించటానికి కృష్ణాజిల్లాలో చేసిన ప్రయోగాలు విజయవంతమై నాయి. పంజాబ్ రకం పి. 216 ఎఫ్ పత్తికూడా ఇక్కడ బాగా పండుతుందని తేలింది.

కృష్ణాజిల్లా పత్తి ఉత్పత్తిదార్లసంఘం గుడివాడలో నేడొక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఉత్పత్తిదారులు తమ అనుభవాలను, అభిప్రాయాలను పరస్పరం తెలియజేసుకుంటారు. వ్యవసాయ డైరక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తారు. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎస్. సుబ్బారావు క్రింది నేడు మంచి పంటలను సాధించిన పత్తి ఉత్పత్తిదార్లకు బహుమతులు పంచిపెడతారు.

ప్రత్యర్థులు కూడా ప్రశంసించే నాయకుడు

నెహ్రూకు ఆచార్య భావే జోహార్

బార్‌పాలి, నవంబర్ 16: "పండిట్ నెహ్రూ, తన ప్రత్యర్థులనుండి సైతం ప్రశంసలు పొందుతున్న మహనీయుడు, ఆయన నాయకుడుగా ఉండటం మన అదృష్టం. అని ఆచార్య వినోబా భావే, శ్రీ నెహ్రూ 74 వ జన్మదినోత్సవ సందర్భాన జోహార్లర్పించారు.

ఆచార్య భావే నిన్న ప్రార్థన సమావేశంలో మాట్లాడుతూ, 'పండిట్ జీ గొప్పతనానికి ఇదొక నిదర్శనం. ఆయన కొన్ని ప్రధానమైన విలువలను ఏర్పాటుచేసుకుని రాజకీయజీవితంలో కూడా వాటిని అంటిపెట్టుకుని వ్యవహరించడానికి యత్నిస్తున్నారు. దేశంలో దారిద్ర్యం నిర్మూలించాలన్నది ఆయన ప్రధానమైన కోర్కె, ఈ దారిద్ర్యం మొదటి శత్రువు. చైనా ప్రమాదానికంటెకూడా ఎక్కువ ఆందోళనకరం. దారిద్ర్య నిర్మూలన కృషిలో శ్రీ నెహ్రూ ఇంకా విజయంపొందనిమాట నిజమే. ఉత్పత్తి కొంత పెరిగినా, సామాన్య జనానికి అందుబాట

వెండియి విద్యుచ్ఛక్తి రైలు ఇంజనుకు ప్రారంభోత్సవం

చిత్తరంజన్ కృషికి నెహ్రూ ప్రశంస: విజ్ఞానశాస్త్ర ప్రాధాన్యం వివరణ

చిత్తరంజన్, నవంబర్ 17 :

ఇచ్చటి లోకోమోటివ్ వర్క్సులో నిర్మితమైన మొట్టమొదటి ఏ. సి. ఎలక్ట్రిక్ రైలుఇంజనుకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు. మీట నొక్కగా అది వినియోగంలోకి వచ్చింది.

సరకుల రవాణాకు వనికి వచ్చేందుకై ప్రత్యేకంగా నిర్మించబడిన రైలుఇంజనుకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బి. సి. రాయ్ సంస్మరణార్థం "బిధాన్"అని పేరుపెట్టారు. ఇంజను నిర్మాణానికి 12 లక్షరూపాయల ఖర్చు అయినది. అగ్నేయ రైల్వే ఇటువంటి ఇంజన్లు 32 క్రయం చేయదలచింది.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో భారత అభ్యుదయానికి చిత్తరంజన్ చిహ్నమన్నారు. ఈ సమయంలో భారత ఆదర్శప్రముఖులిద్దరు—దేశబంధు చిత్తరంజన్, డాక్టర్ బి. సి. రాయ్—జ్ఞాపకానికి రావడం ముదావహమన్నారు.

ప్రధాని తన ప్రసంగంలో ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు.

"గత మూడేళ్లలో శాస్త్ర, సాంకేతికరంగాలలో చాలా గొప్పమార్పులు సంభవించినవి. వీటికి ప్రాధాన్యమిచ్చిన దేశాలు అద్భుత కృత్యాలు చేసినవి. అని. భాగ్యవంతమైన నేనిమనం ఉన్నచోటనే ఉండిపోయాము. రోజులోజుకు పేదవారిమై పోయాము. అయితే యిప్పుడు, రాజకీయపరిస్థితులు మారిపోయి స్వాతంత్ర్యం సిద్ధించినందువల్ల మనం సాగించవలసింది. సాధించవలసింది సాంఘిక, ఆర్థిక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు. విజ్ఞానశాస్త్రరంగంలో అభివృద్ధిమూలాన వచ్చిన విప్లవాత్మకమైన మార్పులతో సమంగా మనం పురోగమించాలి."

వ్యవసాయక పారిశ్రామిక రంగాలలో అధికోత్పత్తి సాధిస్తేనే తప్ప 45 కోట్ల ప్రజల స్థితిగతులు మెరుగుపడబడటం శ్రీనెహ్రూ ఇంకా ఖులా అన్నారు:

"అమెరికా, ఐరోపాలలో అత్యద్భుతమైన అభ్యుదయం సాధించబడింది. వాటితో పోల్చి భారత్ వెనుకబడి వున్నది.

"200 సంవత్సరాలపాటు మనం శాస్త్రీయకరణ విశిష్ట విజ్ఞానానికి నోచుకోలేదు.

"ఉదాహరణకు భారత రైల్వేలే చూడండి. కూలేళ్ళకు పైగా మనకు రైళ్లు వున్నవి. స్వాతంత్ర్యానికి పూర్వం రైల్వే రవాణా విషయంలో స్వయం సమృద్ధి కావడానికి కృషి జరుగలేదు. చివరకు అమెరికా, జర్మనీస్, ఇంగ్లండులో, ఇతర దేశాలలో అర్థించాము.

"ఎల్లకాలమూ మన మిలా ఇతరులపై ఆధారపడతాము. ఏమైనా, ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొనవలసివచ్చినా తనశక్తిని నమ్ముకొనివుండే స్థితి సాధించాలి.

"పాఠశాలల్లో, కళాశాలల్లో శాస్త్ర విద్యా బోధన అధికం చెయ్యాలి. ఇటు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అమలుపరచి ఉత్పత్తి పెంచాలంటే అధికం చెయ్యవలసిన విజ్ఞానశాస్త్రం శక్తిని ప్రజలు తెలుసుకొనినదే ఆధునిక పద్ధతులు ఎలా అమలులోకి వస్తవి.

"ప్రజలజాతీయైక్యత ప్రాధాన్యాన్ని గుర్తించి, రాష్ట్ర, భాషాభేదాలను విస్మరించి, ఆర్థిక, సాంఘికాభ్యుదయాలకు దోహదపడే పంచవర్ష ప్రణాళికలను దీక్షాదక్షతలతో అమలుపరచాలి."

చిత్తరంజన్ కర్మాగారంలో విద్యుచ్ఛక్తి ఇంజను నిర్మాణంలో సహాయపడిన విదేశ సాంకేతిక నిపుణులకు శ్రీ నెహ్రూ ధన్యవాదాలర్పించారు.

సరకుల రవాణాలో వృద్ధి: దాసప్ప వివరణ

కేంద్ర రైల్వేశాఖా మంత్రి శ్రీ పి. జి. దాసప్ప ఇంతకుముందు ప్రసంగిస్తూ నిరుడు రైల్వేలు (గూడ్సులబండ్లు) 1780 లక్షల టన్నుల సరకులను రవాణాచేసినవని, ఆ సంవత్సరం లక్ష్యాన్ని మించినామని, ప్రయాణాల ప్రమాణం కూడా లక్ష్యాన్ని దాటినదని అన్నారు.

ఎలక్ట్రిక్ రైళ్ళు; డీసెల్ రైళ్ళు ప్రవేశపెట్టడం స్వల్పకాలిక, దీర్ఘకాలిక పథకాల ననుసరించి జరుగుతున్నదన్నారు. ఇచ్చటి రైల్వేపనివారికు అపార్టిమెంట్ స్టోర్స్ మరికొన్ని సహాయ కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుగా రైల్వేనిధులనుంచి 50వేల రూపాయల గ్రాంటునుమంజూరుచేస్తున్నట్లు శ్రీ దాసప్ప ప్రకటించారు.

మద్రాసులో హిందుస్తాన్ వాణిజ్యమండలి జరిపిన సన్మానసభలో ప్రసంగిస్తున్న మద్రాసు ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ యమ్. భక్తవత్సలం. ఎడమవైపు కూర్చున్నవారు మండలి అధ్యక్షుడు శ్రీ జె. కె ఖువాల్కా.

నిరాయుధ సమస్య

జనవరిలో తిరిగి జెనీవాలో చర్చలు

సమితి కార్యాలయం, నవంబరు 16 : ఉత్సాహం పట్టడంతో సంప్రతింపులను జరపాలని సమితి ప్రధాన రాజకీయ సంఘం నిన్న, జెనీవాలోని 18 రాజ్యాల సమితి నిరాయుధీకరణ సంఘాన్ని కోరింది.

అంతర్జాతీయ ఉద్రిక్తతను, యుద్ధ ప్రమాదాన్ని తగ్గించే చర్యవిషయమై ఒక ఒప్పందానికి రావాలని, సార్వత్రిక, సంపూర్ణ నిరాయుధీకరణ ఒప్పందానికి వీలు కలుగచేయాలనికూడా కోరింది.

సంఘం తీర్మానాన్నిసభ్యులు వోటివోటుతో అంగీకరించారు. మొదట ఆల్బేనియా వోటింగులో పాల్గొనటానికి నిరాకరించింది. కాని వోటిమాట ద్వారా వోటింగ్ జరుపనిశ్చయించినప్పుడు అభ్యంతరం తెల్పలేదు.

48 చిన్నరాజ్యాలు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాయి. రష్యన్లు; తటస్థరాజ్యాలు తీర్మానంలోని పదప్రయోగంపై ఒప్పందానికి వచ్చినవెంటనే చకచకా పనిముగిసింది.

జనవరి మధ్యకాలంలో నిరాయుధీకరణ సంఘం జెనీవాలో విపులమైన సంప్రతింపులకు తిరిగి ప్రారంభిస్తుందని దౌత్యప్రతినిధులు ఆశిస్తున్నారు. ఈ సంఘంలో 5 నాటో కూటమి రాజ్యాలు, 5 కమ్యూనిస్టు రాజ్యాలు, 4 తటస్థరాజ్యాలు ఉన్నాయి. 5 పాశ్చాత్య సభ్యత్వ రాజ్యాలలో ఫ్రాన్సు ఒకటి. కాని ఫ్రాన్సు ఇంతవరకు జెనీవా చర్చలకు హాజరుకాలేదు.

సమర్థవంతమైన అంతర్జాతీయ రాజ్యాయిస్థితిలోని పార్శ్వతిక, సంపూర్ణ నిరాయుధీకరణను సాధించటానికి సంప్రతింపులను కొనసాగించాలని తీర్మానంలో కోరారు. తీర్మానంలో 1961 లో అమెరికా, రష్యా అంగీకరించిన సమష్టి సూత్రాలను ఉపయోగించారు.

అభ్యున్నతిపథంలో ఫ్యాక్టరీలు: ప్రధాని మజిలీలు

శ్రీ నెహ్రూ అభివర్ణన: బొగ్గు తవ్వకపు యంత్రాల కర్మాగారానికి ప్రారంభోత్సవం

దుర్గాపూర్, నవంబర్ 16 : దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపరచాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు మనము సాగిపోతున్న యాత్రాపథంలో కార్ ఫ్యాక్టరీల స్థాపన ప్రధాన మజిలీలని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ బొగ్గు తవ్వకపు యంత్రాలను తయారుచేసే ఒక ఫ్యాక్టరీకి లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుతూ పేర్కొన్నారు.

ఇలాంటి ఫ్యాక్టరీలు రూపుదాల్చటాన్ని గమనిస్తుంటే తమ కెంతో ఆనందం కలుగుతుందని ఆయన చెప్పారు.

గనుల తవ్వకానికి కావలసిన వివిధ రకాల యంత్రాల తయారీకి రు 35 కోట్ల వ్యయంతో నెలకొల్పబడిన యీ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ సూచకంగా ప్రధాని ఒక పిడ్యుచ్ఛక్తి మీటను నొక్కినప్పుడు ఫ్యాక్టరీ ద్వారాలు తెరుచుకున్నాయి. ఈ ఫ్యాక్టరీలో ఏడాదికి రు. 25 కోట్ల విలువగల బొగ్గు కోత యంత్రాలు, (కోల్ కట్టర్లు), కన్వేయర్లు, బ్యాటరీ, తదితరరకాల రైలింజన్లు ఉత్పత్తి అవుతాయి.

ఈ ఫ్యాక్టరీని ఆర్థికాభ్యున్నతిపథంలో ప్రధానఘట్టంగా ప్రధానమంత్రి అభివర్ణించారు.

శ్రీ నెహ్రూ యీ ఉదయం, రాంచీ నుంచి యిక్కడికి వచ్చినమీట ఫ్యాక్టరీలోని వివిధ కార్యాలను సుమారు ఒక గంటసేపు పరిశీలించారు.

సోవియట్ సహాయంతో నిర్మింపబడుతున్న పోతపోసే యంత్రాలు, కొలుములు, తదితర యంత్రశాలలను ఆయన దర్శించారు. ఈ ప్రాజెక్టు అభివృద్ధిని గురించి ప్రధాని అనేక ప్రశ్నలు అడిగారు. మధ్యమధ్య వివిధస్థలాల్లో ఆగుతూ ఆయా యంత్రాలను వేళ్లతో నెమ్మదిగా స్పృశించి మళ్లీ ముందుకు సాగిపోయారు.

ఫ్యాక్టరీకార్మికులు, 'వందేమాతరం', 'పండిట్ నెహ్రూకి జై' అనే నినాదాలతో ప్రధానికి స్వాగతం చెప్పారు.

నిన్న రాంచీలో భారీయంత్రాలను తయారుచేసే ఒక ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం జరిపి వున్నానని నేడిక్కడ ఈ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు వచ్చివున్నానని ఆయన అన్నారు. ఈ ఫ్యాక్టరీలు చక్కని నిర్మాణాలు. భారత్ భవిష్యత్తునుగురించి నాకున్న విశ్వాసానికి అవి గొప్ప ఆశను, బలాన్నియిస్తాయి' అన్నారు.

మెటలు కారేటట్లు కష్టపడి పనిచేసినప్పుడే భారతదేశం ముందుకుపోగలదు. మన ఈ ఈ ఆర్థిక చిహ్నాలకు అంతేగాని ఏదో మీట నొక్కి మన ఈ ఆర్థిక చిహ్నాలను సవరించాలనుకోవటం పొరపాటు' అని ప్రధాని నొక్కి చెప్పారు

వివిధ పంచవర్ష ప్రణాళికద్వారా భారతదేశం క్రమంగా పురోభివృద్ధి చెందుతున్నదనీ అయితే కొందరు ప్రణాళికలసంఘాన్ని విమర్శిస్తూ అసలు ప్రణాళికబద్ధమైన అభివృద్ధి మాత్రాన్నే ప్రతిఘటిస్తున్నారని శ్రీ నెహ్రూ తెలిపారు.

భారతదేశం సత్వరం అభివృద్ధి చెందని పక్షంలో దారిద్ర్య బంధీశాలలతో యుద్ధతరంగా పుండిపోగలదన్నారు.

భారతదేశం, పశుబలానికి ఎన్నడూ తలవాచే ప్రసక్తేలేదని ప్రధాని స్పష్టంచేశారు

కరాచీనుంచి ముగ్గురు భారతీయ హైకమిషన్ సిబ్బంది బహిష్కరణ

భారతప్రభుత్వ చర్యకు పాకిస్తాన్ ప్రతీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 16 :

కరాచీలోని భారత హైకమీషన్‌కు చెందిన రెండవ కార్యదర్శి సహా, ముగ్గురు సిబ్బందిని ఉపసంహరించవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న కోరింది. వారు ముగ్గురు ఈవేళ న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు.

గూఢచారివనులు సాగిస్తున్న పాకిస్తాన్ హైకమీషన్ సిబ్బంది ముగ్గురిని న్యూఢిల్లీ నుంచి ఉపసంహరించవలసిందని భారతదేశం కోరినందుకు ప్రతీకారంగా పాకిస్తాన్ ఈచర్య తీసుకున్నట్లు స్పష్టమవుతోందనీ, ఈసిబ్బంది కార్యకలాపాలను పురస్కరించుకునే ఒకకేంద్ర శాఖలో పనిచేస్తున్న బి. కె; భట్టాచారిని నవంబరు 8 వ తేదీన అరెస్టుచేయటం జరిగిందనీ, విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి తెలియజేశారు.

కరాచీలోని భారత హైకమీషన్‌లో పనిచేస్తున్న దిగువముగ్గురు ఉద్యోగులను స్వదేశానికి పిలిపించుకోవలసిందని పాకిస్తాన్ కోరింది. రెండవ కార్యదర్శి శ్రీ జి. ఆర్. అయ్యంగార్; ఆయన అంతరంగిక సహాయదారుడు శ్రీ మదన్ లాల్ బంగా, అసిస్టెంట్ శ్రీ ఓం ప్రకాశ్ గ్యాంగ్.

గూఢచారివనులు సాగిస్తున్నందుకు ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషన్‌లో ఏ హోదాగల సిబ్బందిని భారత్ పిలిచి వెళ్లవలసిందని కోరటం జరిగిందో, కరాచీలోని భారత హైకమీషన్‌లో కూడా సరిగ్గా అదే హోదాగలవారిని పాకిస్తాన్ పిలిచి వెళ్లవలసిందని కోరటం జరిగింది.

రెండునెలల క్రితం ఇలాంటి సంఘటనేసంభవించింది. గూఢచారిచర్యలు కొనసాగిస్తున్నందుకు పాక్ హైకమీషన్ శ్రేష్ఠాశాఖ అధికారిని, మరో ఇద్దరు సిబ్బందిని భారత్ పిలిచివెళ్లవలసిందని అప్పుడుకోరటం జరిగింది. అప్పుడు పాకిస్తాన్ కరాచీలోని భారత హైకమీషన్ వైమానిక శాఖ అధికారిని, మరో ఇద్దరిని పాకిస్తాన్ పిలిచిపొమ్మని కోరింది. ఈముగ్గురు భారతీయ సిబ్బందిపై చేయబడిన ఆరోపణల వివరాలు ఏమిటో పాకిస్తాన్ ఈనాటివరకూ తెల్పలేదు. తాను ప్రతీకారచర్య తీసుకోకపోయినట్లయితే, భారతదేశంలో తన సిబ్బందిని చట్ట విరుద్ధమైన పనులు చేస్తున్నారని అంగీకరించినట్లు అవుతుందని పాకిస్తాన్ భావిస్తున్నదని దీనివల్ల స్పష్టమవుతోంది.

పాకిస్తానీ కథనం

భారత హైకమీషనర్ శ్రీ జి. పార్థసారథికి పాకిస్తాన్ విదేశాంగశాఖ పంపిన ఒక సందేశంలో, ఆ హైకమీషన్ తాలూకు ముగ్గురు సిబ్బంది "గూఢచారి చర్యలలోనూ, విధ్వంసక కార్యకలాపాలలోనూ పాల్గొంటున్నట్లు తాసీపుచ్చడానికి వీలుకాని సాక్ష్యం" ఉన్నదని పేర్కొన్నట్లు లాహోర్‌లోని పాకిస్తాన్ ఆబ్జర్వర్ పత్రిక వెల్లడించింది.

"శ్రీ జి. ఆర్. అయ్యంగార్ సంవత్సరక్రితం పాకిస్తాన్‌కు వచ్చింది లగాయతూ గూఢచారి చర్యలు, విధ్వంస కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యకలాపాలలో ఆయనకు శ్రీ మదన్‌లాల్ బంగా, శ్రీ ఓం ప్రకాశ్ గ్యాంగ్ సహాయపడుతున్నారు," అని పాక్ విదేశాంగశాఖ తన పత్రంలో పేర్కొన్నదని పి. పి. సి. ప్రచురించిన వార్త తెల్పుతోంది.

'భారత హైకమీషన్ విధ్వంసక కార్యకలాపాలు కొనసాగిస్తున్నందుకు" పాకిస్తాన్ ప్రభుత్వం తమపత్రంలో ఆందోళన వ్యక్తం చేసిందనీ, "ఈ కార్యకలాపాలను నిలువరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా భారతప్రభుత్వాన్ని కోరిందనికూడా ఈ పత్రం పేర్కొన్నది. పోలీసులు ప్రత్యేకంగా అబ్దుల్ మజీద్ తనకుతానై చెప్పిన సమాచారం, ఢిల్లీ మేజస్ట్రేట్ దగ్గర భట్టాచార్య ఇచ్చిన వాఙ్మూలానికి అనుగుణంగా ఉన్నదనికూడా వివరించింది.

భారత్ ప్రత్యుత్తరం: కొన్ని వివరాలు

భారత విదేశాంగశాఖ నవంబరు 12 వ తేదీన పాకిస్తాన్ హైకమీషన్‌కు పంపిన ప్రత్యుత్తరంలో ఇంకా ఈ దిగువ వివరాలు ఉన్నాయి: "పాకిస్తాన్ హైకమీషన్‌కు చెందిన అబ్దుల్ మజీద్‌ను నవంబరు 8 వ తేదీ సాయంత్రం 7 గంటలకు న్యూఢిల్లీ పోలీసులు కొద్దిసేపు నిర్బంధంలో ఉంచారు. ఒక భారత పౌరుడుతో కలసిఉండగా అతనిని పట్టుకొనటం జరిగింది. పాకిస్తాన్ ప్రభుత్వానికి రహస్య పత్రాలు చేరవేయటంలో ఆ భారతపౌరుడు ఏజెంటుగా పనిచేస్తున్నాడని నిరూపించడానికి సాక్ష్యాధారాలు ఉన్నాయి.

"నవంబరు 7వ తేదీన ఆ భారతపౌరుడు, డ్రైవరు మజీద్ ఒకచోట కలుసుకున్నారు. భారతపౌరుడు రహస్యపత్రాలను అందజేయగా, అబ్దుల్‌మజీద్ రెండు సౌరాసీసాలు అతడికి ఇచ్చాడు. న్యూఢిల్లీ పోలీసులువారిని ఆరెస్టు చేసి. తుగ్లక్‌రోడ్డు పోలీసుస్టేషనుకు వారిని తీసుకువెళ్లారు, మామూలుప్రకారం పోలీసులు ప్రశ్నించగా అబ్దుల్ మజీద్ తనకు తాత్కాలికన్నివిషయాలు చెప్పివేశాడు. ఆ భారతపౌరుని తాను క్రమంతప్పకుండా కలుసుకుంటున్నట్లు అతడికి పాకిస్తాన్ హైకమీషన్‌లోని ఇతర సిబ్బందిలోకూడా సంబంధాలు ఉన్నట్లు వివరించాడు. అబ్దుల్ మజీద్ తెల్పిన సమాచారం అంతకుమునుపు న్యూఢిల్లీ పోలీసులకు తెలియవచ్చిన సమాచారానికి అతికింది. పాకిస్తాన్ హైకమీషన్‌సిబ్బంది ఆ భారతపౌరుణ్ణి వాలాసార్లు కలుసుకునేవారని, కలుసుకున్నప్పుడల్లా అతడు వారికి రహస్యపత్రాలు అందజేసి లొక్కరూపేణా. ఇరవైతాను ప్రతిఫలం పొందేవాడనీ పోలీసులకు తెలిసింది.

"తాను పాకిస్తాన్ హైకమీషన్‌కు చెందిన ఉద్యోగినని నిరూపించుకున్నతరువాత అబ్దుల్ మజీద్‌ను పోలీసుస్టేషనుకు పంపివేశారు. పోలీసు స్టేషన్‌లో బలవంతంగా అతడిదుస్తులు వూడదీయించారనిగాని, పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లకముందు అతణ్ణి ఎరో కొట్టారనిగాని ఆరోపించటంలో ఏమాత్రం సత్యం లేదు

"అంతేకాక, పాకిస్తానీ ప్రభుత్వోద్యోగులతో తనకు కొన్నిసంవత్సరాలుగా సంబంధాలు ఉన్నాయనీ, డబ్బు పుచ్చుకుని అనేక రహస్య పత్రాలను వారికి అందజేశానికూడా ఆ భారత పౌరుడు ఒప్పుకొన్నాడు.

'పాకిస్తాన్ హైకమీషన్ సిబ్బంది, భారత దేశం భద్రతకు ముప్పు తెచ్చిపెట్టే ఇలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొంటున్నందుకు భారత ప్రభుత్వం నిరసన తెల్పుతోంది.

ఉభయప్రభుత్వాలమధ్య ఏడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను కనీసం రెండురోజులపరకూ ప్రచురించరాదని అంగీకరించటం జరిగినా, పాకిస్తాన్ హైకమీషన్ నవంబరు 9 వ తేదీన తాను పంపిన పత్రాన్ని గురువారంనాడే ప్రచురించింది.

మద్రాస్, నవంబరు 16 : కల్పక్కంలో అణువిద్యుత్ కేంద్రము స్థాపనకు అవసరమైన స్థలార్జన చురుకుగా సాగుతోంది. కల్పక్కం మద్రాసుకు 50 మైళ్లదూరములో కోస్తాలో వుంది.

వేగులపనికి నిర్బంధించబడిన అమెరికన్ ప్రొఫెసర్ విడుదల

లండన్‌కు బార్ఘూర్న్ రాక: రష్యా చర్యకు కెనెడీ హర్షం

లండన్, నవంబర్ 17 :

గూఢచారి చర్యలు సాగించినందుకు రష్యాలో నిర్బంధించబడిన యేల్ విశ్వవిద్యాలయాధ్యాపకుడు ప్రొఫెసర్ ఫ్రెడరిక్ సి. బార్ఘూర్న్ అకస్మాత్తుగా విడుదల చేయబడినందున, మాస్కోనుంచి విమానంలో నిన్న లండన్‌కు వచ్చారు. ఆయననుంచి అనధికారులు ఎటువంటి సమాచారం తెలుసుకొనడానికి వీలులేకుండా అధికారులు వెంటనే కట్టుదిట్టాలు చేశారు.

51 సంవత్సరాల వయసు గల ప్రొఫెసర్ బర్ఘూర్న్ సోవియట్ వ్యవహారాలలో మహా విజ్ఞుడు. సోవియట్ రష్యానుంచి ఆయనను వెళ్లగొట్టడం అమెరికా అధ్యక్షుడు కెనెడీని కలవరపరచినట్లు తెలుస్తున్నది. లండను విమానాశ్రయంలో అమెరికన్ ప్రొఫెసర్‌ను చూసినవారు ఆయన చాలా అలసి కంపితుడై వున్నట్లు చెప్పారు.

విమానంనుంచి దిగి రాగానే విలేఖరులు, ఫోటోగ్రాఫర్‌లు ఆయన్ను చుట్టుముట్టినారు కాని పోలీసు అధికారులు వచ్చి ఆయన్ను తీసుకొని వెళ్ళారు.

అమెరికా రాయబారి కార్యాలయాధికారి ఒకరు అమెరికన్ ప్రొఫెసర్‌ను కలుసుకొన్నారు. ఆయన వ్యక్తిగత హోదాలో లండనులో వుంటారని, స్వదేశానికి తిరుగు ప్రయాణంపైయింకా తుది నిర్ణయాలు జరుగలేదని ఉద్యోగి తెలియజేశారు.

రష్యాలో అమెరికన్ ప్రొఫెసర్‌ను మర్యాదగా చూశారని, ఆయన పస్తువుంను కాని, తదితరములు కాని జప్తు చేసుకోలేదని వెల్లడించారు.

నిర్బంధంలో వున్నప్పుడు అమెరికన్ అధికారులు శ్రీ బర్ఘూర్న్‌ను చూడనివ్వలేదని సోవియట్ వార్తాపత్రిక "ప్రావ్దా" తప్పితే మరేదీ ఆయనకు యివ్వలేదని అమెరికన్ ఉద్యోగి తెలియచరిచారు

విమానయాణంలో కూడా ప్రొఫెసరును విడిగా వుంచినారట.

కెనెడీ వ్యక్తిగత ఆందోళనవల్ల ప్రొఫెసరును రష్యనులు విడుదలచేసినట్లు మాస్కోలోని అమెరికా రాయబారి కార్యాలయం వారు అన్నారు.

ఆయన అరెస్టుగురించి ఐదురోజులక్రితం మాస్కోలో అధికార ప్రకటన వెలువడింది. సోవియట్ రష్యానుంచి ఆయన్ను బహిష్కరిస్తున్నట్లు సోవియట్ అధికార వార్తాసంస్థ "టాస్" ప్రకటించింది.

గూఢచారిగా ఆయనపై విచారణ జరిపేందుకు సాక్ష్యాధారాలు వున్నప్పటికీ దేశబహిష్కృతుని చెయ్యడానికి మాత్రమే సోవియట్ ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించింది.

రష్యాలో వేగులపనికి ఆయన్ను నియోగించిన దాఖలాలు వున్నట్లు దర్యాప్తుద్వారా ధృవపడిందన్నది.

శ్రీ బర్ఘూర్న్‌గతిపై అమెరికన్ అధికారులు ఆందోళన తెల్పినందువల్ల గూఢచారిగా విచారణజరపక, రష్యానుంచి బహిష్కరించడానికి మాత్రమే ప్రభుత్వంనిర్ణయించిందని "టాస్" పేర్కొన్నది.

కెనెడీ హర్షం

కేప్‌కానవెరాల్, ఫ్లారిడా, నవంబర్ 17 యేల్ విశ్వవిద్యాలయాధ్యాపకుడు ఫ్రెడరిక్ సి. బర్ఘూర్న్‌ను రష్యనులు విడుదల చెయ్యడంపట్ల అమెరికా అధ్యక్షుడు కెనెడీ నిన్న ఇక్కడ హర్షం వెలిబుచ్చారు.

రాకెట్ ప్రయోగకేంద్రం, రోదసీరహస్యాల పరిశోధన కేంద్రం పరిశీలిస్తున్న సమయంలో శ్రీ కెనెడీకి బర్ఘూర్న్ విడుదల సమాచారం తెలియవచ్చింది.

ఆంధ్రలో శ్రీమతి ఇందిరా గాంధీ పర్యటన

హైదరాబాద్, నవంబర్ 16: శ్రీమతి ఇందిరాగాంధి డిసెంబరు మొదటివారములో ఆంధ్రప్రదేశ్ సందర్శించనున్నట్లు తెలిసింది. శ్రీమతి ఇందిరాగాంధి మహారాష్ట్రలో ఆలస్యమవటంతో హైదరాబాద్ నగరమేగాక విశాఖపట్నం, విజయవాడలనుకూడా సందర్శిస్తారు.



ఫిలిప్స్ బ్యాటరీ చార్జరుతో

బ్యాటరీకి మళ్లీ శక్తిని చేకూర్చండి

PHILIPS

- బ్యాటరీ చాలా కాలం పనిచేస్తుంది
- సులభంగా వాడవచ్చును
- పూర్తి గ్యారంటీ

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

JWTPIT 1060

ఈ సబ్సిడీ



సైకిలింగ్‌లో హాయిని తెలుసుకోగలుగుతారు

WRIGHTS

రైట్స్ ఒలింపిక్ సాడిల్

హాయిని కల్గించడానికి డిజైను కావింపబడ్డాయి...చాలాకాలం మన్నడానికి డిజైను కావింపబడ్డాయి...ప్రతిదినము సైకిలింగ్ ఉల్లాసవంతంగా చేయడానికి డిజైను కావింపబడ్డాయి.

మీకు హాయిగాఉండటానికి సీటుపైన ఉండే సున్నితమైన బట్ చర్మము మెత్తగా వంగినా ఏకధాటీగా తొక్కుతున్నా రూపం చెడకుండా దిట్టంగా ఉంటుంది. దాని మూడు కాయిల్డ్ స్ప్రింగులు అన్ని దెబ్బలను తట్టుకుంటాయి. రైట్స్ ఒలింపిక్ సాడిల్ సైకిల్ తొక్కడాన్ని ఉల్లాసవంతం చేస్తుంది.

రైట్స్ ఒలింపిక్ సాడిల్స్ రెండు రకాలుగా లభిస్తాయి-90/3B మూడు పురులుగా వైరు వెనుక కాయిల్ స్ప్రింగ్ మరియు 95/1S, సాధారణ వైరు వెనుక కాయిల్ స్ప్రింగ్ — రెండుకూడ మూడు లూప్ పిట్టింగులు కలవి.

హెర్క్యులిస్ మరియు, ఫిలిప్స్ బైసికిళ్లకు రైట్స్ ఒలింపిక్ సాడిల్ 95/1S అనవైన విధిగాలు లభిస్తాయి.

తయారుచేయువారు :

ది రైట్ సాడిల్ ఆఫ్ ఇండియా

మద్రాసు-53.

Member TI Group

SWT/TIC/WS-2458



జామ్-బక్ శమనపర్చి మాన్పును !

మీకు జామ్-బక్‌ను వాడితే తరువాత మంట పెట్టదు. ఎందుకనగా, దానిలో ఎన్నబడిన మూలికా అంటువిరోధక ఔషధులు గంధపు, చర్మవాపులకు, తంగట్టి పొట్ల పొప్పులకు, లోక ప్రసిద్ధలయిన జామ్-బక్‌ను వాడండి. అయితే మెంటు జామ్-బక్‌తో మీకు శమన శమనము గలుగును. దీనిలో అంతా ద్రవ్యాలు మూలాలు లేవని గ్యారంటీ కలదనిన్నరి.

Zam-Buk

జామ్-బక్ మూలికా బామ్

ఇది మందుల వ్యాపారులందరివద్దను దొరుకును. వి. ఇ. పుర్‌ఫోర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వారలు.

మద్రాస్ స్టేటుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ మోతీ & కంపెనీ, మద్రాసు-3.







అపురూపాలను మించిన అందం

సాన్ఫోరైజ్డ్ పాప్లిన్‌లు :
కోల్డ్ డ్రింక్, బ్లూ బర్డ్, ఎవర్ బ్రైట్, గుడ్ టైమ్.
పర్టింగులు :
స్ట్రయిప్, డోబీ, చెక్స్ ప్రైబమా.
దేవతులు :
రాజా స్పెషల్, రాణి స్పెషల్, ప్లాటినమ్, కామరాజ్.
సూటింగ్‌లు :
గబర్డిన్.
వేవెన్ కలర్డ్ బుట్టాస్
ప్రింట్స్ :
ప్రింటెడ్ లాన్‌లు, వాయిల్స్, పాప్లిన్స్, స్క్రీన్ ప్రింట్ సారీస్.
లెనో బుట్టాస్‌లలో 2X2 ఫ్యాన్సీ
ఫుల్ వాయిల్స్

'SANFORIZED'

Arvind Quality FABRICS

అరవింద్ మిల్స్ లిమిటెడ్

అహమ్మదాబాద్

మీకు చాలా ఉపయోగం

సెంట్రల్ స్టేషన్‌వద్ద సబ్‌వే నిర్మాణం

రు 4 లక్షల అంచనాల మంజూరు

మద్రాస్, నవంబరు 16 : జనరల్ ఆస్పత్రి సెంట్రల్‌స్టేషన్ మధ్య సబ్‌వే నిర్మాణమునకు సంబంధించిన రు 4 లక్షల రూపాయల అంచనాలను మద్రాస్ ప్రభుత్వము వారు ఆమోదించారు. ఈమొత్తము సగము గ్రాంటుగాను సగము అప్పుగాను వర్తమాన సంవత్సరానికి ఇస్తారు.

పేదరికాన్నిబట్టి సాంకేతిక కళాశాలల్లో ప్రవేశం

సుప్రీంకోర్టు తీర్పు అమలు తప్పదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 14.

"ఇక సాంకేతిక కళాశాలల్లో ప్రవేశము పేద తమే ప్రాతిపదికగా వుండాలి. సంపన్నబిట్టగాదు. అప్పుగారి అబ్బాయి అయినా, తర్మగారి అబ్బాయి అయినా పేద అయి వుండాలి. దేనాన్నిబట్టి ప్రవేశాలు కావాలంటే రకున్నదనని మొ నూరు వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పుడు వారి తీర్పును అతిక్రమించలేము దానికి తిలోదకాలివ్వలేము." అని ముఖ్యమంత్రి గౌరవ్రు ప్రసంగమునై చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ అప్పన్న: కోర్టు తీర్పుకు వ్యతిరేకముగా పోవడములేదు. రాజ్యాంగములోని 15, 46 నిబంధనలను సాంఘిక న్యాయము చేయడానికి, సవరించడానికి వీలు వుంటుందేమో చూడమని మా విజ్ఞప్తి."

ముఖ్యమంత్రి: "ఈ విషయంలో ఏమి జరుగుతుందో నిరీక్షించి చూద్దాం, అల్పసంఖ్యాకుల మతానికి, ప్రార్థనాపద్ధతులకు, భాషకు పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చాము. మొండిగోడలు ఉన్నచోట కొట్టేస్తే మాసిపోయిందని గోడ చేయడము సబబో. కాదో పరిశీలించాలి. మతాన్ని రెచ్చగొట్టుతూ ఉపన్యాసాలు చేయడంవల్ల అల్పసంఖ్యాకులకే ప్రమాదము వస్తోందని చెబుతున్నాను."

'పొగాకు కంపెనీ విషయంలో కొన్ని తగాదాలు న్యాయమూర్తికి పంపించాము. చట్టబద్ధముగా సర్దుబాట్లకు ప్రయత్నము జరుగుతోంది. చట్టాన్నిమీరి మేము వ్యవహరించలేము. స్వర్ణ నిబంధనలు తెచ్చి పెట్టింది కేంద్ర ప్రభుత్వము. దానికి రు. 14 లక్షల పథకాలు వేశాము. రు. 20 లక్షలు కేంద్రము వారు అప్పు ఇచ్చారు. రు. 40 లక్షలుదాకా పథకాలు వున్నాయి.

అంచగొండితనము అనేది వేదకాలమునుంచీ వస్తోంది. రాముడు కాలంలో కూడా వుంది. చీకటి అనేది వుంటేనే దీపమునొక్క కళ. అంచగొండితనము ఒక బలిహీనత అయిపోయిందని చెప్పడము అది కవిత్వమవుతుందిగాని వేరేగాదు. ప్రజల ధృతిని చెడగొట్టుతుంది. మనలో వున్న కుళ్లే సంఘంలో వస్తోందని స్వతంత్ర పార్టీ నాయకులు అన్నారు. దానిని పూర్తిగా నిర్మూలించలేము గాని తగ్గించడానికి యత్నము చేస్తాము. రష్యా, చైనావంటి దేశాలలో ఉరితీస్తున్నారు. ప్రభుత్వము ఒక దివాళాకోరే! దిగిందని ఒకరన్నారు. దివాళారీయడానికి ప్రభుత్వమేమి షాహూకారుగాదు. వెనుక సాంబశివరావు ఎదిరించారు. "మనము కొత్తగా ఎస్టేటులు ఏర్పాటుచేయడానికి మాదాలి" అని ప్రసంగకోరము అప్పుచేస్తే ఫరవాలేదు. కొందరు ముందుచూపుతోనే అన్నారు. మనము ముందుచూపుతోనే అన్నారు? మందులు తాలేల కలుగుతాయేమోనని వదేళ్ళు ఎదురుగా, ఎదురుగా మనము వృద్ధిచేసే అంచనాలేమిందుకుపోయే అవకాశమువున్నది (వీర్ల పార్టీవారు)

రాజమండ్రి పేపరుమిల్లు విషయంలో 51% ప్రభుత్వము వాటాలు పుచ్చుకుంటే మేనేజింగ్ ఏజన్సీకి వ్యతిరేకత వస్తేచెప్పారని శ్రీ విశ్వనాథంగారు చేసినసూచన పరిశీలించవలసి వుంటుందని ముఖ్యమంత్రి అన్నారు

గవర్నరు ప్రసంగముపై చర్చనమునూస్తూ శ్రీ తరిమెల నాగిరెడ్డి (కమ్యూ) రాజమండ్రి కాగితము మిల్లును వ్యాపార రంగమునకు బదిలీ చేయడానికి యత్నిస్తున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. బంజరుపంపిణీ అదనపుశిస్తు ఉపసంహరణగూర్చి ప్రభుత్వ దృక్పథాన్ని శ్రీ నాగిరెడ్డి విమర్శించారు.

శ్రీయుతులు అయ్యపురెడ్డి (కాంగ్రెసు) యస్. వెంకటస్వామి(మ. పి. డి. యస్. ఎఫ్.) టి. అంజయ్య (కాం) పి. నారాయణరెడ్డి (స్వతంత్ర) బి. రామస్వామి నాయుడు, ఎ. దశావతారం, జి. పి. వెంకన్న కె. శ్రీరామమూర్తి, పి. వి. కృష్ణారెడ్డి, జి. బాపనయ్య, కె. నరసింహారెడ్డి విశ్వనాథరెడ్డి చర్చలో పాల్గొన్నారు.

బ్రిటిష్ విమానజట్టు తిరుగు ప్రయాణం

నవంబర్ 18 న

న్యూఢిల్లీ, నవంబర్ 16: భారతదేశ ప్రాచ్యవిభాగంలో సంయుక్త వైమానిక శిక్షణ విన్యాసాలలో పాల్గొన్న బ్రిటిష్ వైమానిక దళం స్క్వాడ్రన్ నవంబర్ 18 వ తేదీన భారత్‌నుంచి తిరిగి వెళ్ళనున్నది.

రక్షణశాఖ ప్రతినిధి సైనికయం తెల్పుతూ నవంబర్ 21 వ తేదీనకల్లా వారు బ్రిటన్‌లో వుండగలరన్నారు.

పశ్చిమ విభాగం విన్యాసాలలో పాల్గొంటున్న అమెరికా సూపర్‌సబ్రే జెట్‌స్క్వాడ్రన్ నవంబర్ 23 నుంచి భారత్‌నుంచి తిరిగి వెళ్ళనున్నది. నవంబర్ 26 వ తేదీకి అమెరికన్ స్క్వాడ్రన్ యూటాన్నా వెళ్ళిపోగలదు.

పాతఅక్కుళ్లు బస్తా 61½ రూ. లు గా నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 16 : కృష్ణా జిల్లా కలక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం నేతృత్వ జరిపిన మిల్లర్లు, డీలర్లు, లైసెన్సు వర్తకులు రెవెన్యూ అధికారుల సమావేశంలో ఈ జిల్లాలో అక్కుళ్లు పాతబియ్యం కిలో 63 న. పై. చొప్పున చిల్లరగాను, బస్తా 61 రూ 50 : న. పై. చొప్పున టోకుగాను విక్రయించడానికి బచ్చికంగా అంగీకారం కుదిరింది

శ్రీ సత్యసాయి ఉచిత వైద్యశాల [illegible] Manager, Shri Mahama Sidh Baba Sewa Ashram, P.O. Chirakot, U.P.

కీళ్ళ నొప్పిని పోగొట్టుకోండి ఇదుగో అమృతాంజనము

శమనం కలిగించే 10 రకాల ఔషధాలు చేరి ఉండడంచేత అమృతాంజన్ అమోఘమైన శీఘ్ర నివారిణి. అతి నాజూకుగా ఉపయోగించుకోవచ్చు కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళు కీర్తిపొందిన నమ్మకమైన ఇంటిమందు. అమృతాంజన్ కండల నొప్పులకు, బెణుకు, తలనొప్పి, గుండె జబుజు ఇతర నొప్పులు జలుబులు బాధలకుకూడా అమోఘమైనది. సంసార తాపత్రయాలు వాతావరణపు మార్పులు నొప్పులు, జలుబులు ఇతర బాధలు, కలిగిస్తాయి. అవసరానికి అనువుగా ఒక అమృతాంజన్ సీసా ఉంచండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తాంది. సీసా 'అలూ' క్యాపతో సీలు చేసి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

JWT-AM-2390

అణువిద్యుచ్ఛక్తి: కెనడా, భారత్‌ల ఒప్పందం

బియ్యం ధర పెరిగకుండా చర్య

ఉభయ గోదావరి జిల్లాల్లో కనీసధర నిర్ణయం

ఏలూరు, నవంబరు 14: పశ్చిమ గోదావరిజిల్లాలో పెరిగిపోతున్న బియ్యం ధరలను అదుపులో పెట్టడానికి గాను జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ నిన్న సాయంకాలం బియ్యం టోకు, చిల్లరవర్తకుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. 60 మంది మిల్లర్లు, రెవెన్యూ అమ్మకంవన్నులశాఖల అధికారులు పెక్కుమంది ఈ సమావేశానికి హాజరైనారు.

మార్కెట్‌లో బియ్యం ప్రస్తుతం అక్కుళ్లు ఒక కిలోగ్రాం 67 నుంచి 71 న. పై. సన్నం, కృష్ణకాటుకలు 72 నుంచి 75 న. పై. లు చొప్పున అమ్ముతున్నాయి. పాత అక్కుళ్లు కిలోగ్రాం 63 న. పై. లకు, సన్నం, పప్పుకాటుకలు 69 న. పై. లకు అమ్మడానికి ఈ సమావేశంలో మిల్లర్లు చిల్లర వ్యాపారులు అంగీకరించారు.

టోకుధరగా పాతబియ్యం, పార్టీగా పాలిషీ చేసినవి. మిల్లువద్ద, అమ్మకం పన్నుతోసహా, సంచిమినహాగా కింది ధరలు నిర్ణయించారు. అక్కుళ్లు 100 కిలోగ్రాములు రు 61 న. పై. 50; సన్నం కృష్ణకాటుకలు 67 రూ 50 న. పై. ఈధరలు వెంటనే అమలులోకి వస్తవి. ఆహారధాన్యాల డీలర్లు లైసెన్సులు ఉత్తరువుల ప్రకారం నీవిని అమలుజరిపిస్తారు. జిల్లా మొత్తంమీద ఈధరలు కచ్చితంగా అమలు జరిగేటట్టు చూడమని రెవెన్యూ, పోలీసు, వాణిజ్యపన్నుల అధికారులకు జిల్లా కలక్టరు ఆజ్ఞలు ఇచ్చారు.

ఈధరలు అమలు జరిగేటట్టు చూడాలని మిల్లర్లకు జిల్లాకలక్టరు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులకు అవకాశంలేకుండా చూడాలని కోరారు, కొత్త అక్కుళ్లు మార్కెట్‌కు వస్తున్నాయని, 75 కి. గ్రా. బస్తా 27 రూ. 50 న. పై. అంటె గత ఎడాది ధరగంటే 6 రూ అధికంగా అమ్ముతున్నవని, ప్రభుత్వసేకరణ ధరకు దీనికిమధ్య సమన్వయం లేకుండావుందని, ప్రభుత్వానికి విక్రయించడానికిగాను ధాన్యం సేకరించడం [illegible] కనుక ప్రభుత్వ ధాన్యసేకరణ విధానం వెంటనే అమలు జరిగేటట్టు చూస్తున్నారు. (స్వ: మి)

అటావా, నవంబరు 16: అణువిద్యుచ్ఛక్తి విషయాలకు సంబంధించిన రెండు ఒప్పందాలను భారత, కెనడా దేశాలు కుదుర్చుకున్నవి. రాజస్థాన్‌లో రెండవ అణు రియాక్టరు స్థాపనకు ఇవి తోడ్పడడమేగాక ముందుముందు అణువిద్యుదుత్పత్తి పథకాల అమలుకు కూడా సహాయపడ్వగలవని భావిస్తున్నారు.

ఈ ఒప్పందాలగురించి కెనడా పార్లమెంటులో ఈ ఉదయం విదేశాంగ మంత్రి శ్రీ పాల్ మార్టిన్ ప్రకటించారు. సీటిమూలంగా అణుశక్తి సంభాలు పరస్పరం తెలుపుకుంటాయి. కెనడాలో డగ్లస్ పాయింట్ ఆంటారియో లనేచోట నిర్మాణమవుతున్న రియాక్టరు, రాజస్థాన్‌లు నిర్మాణం కానున్న రియాక్టను గురించి లేదా విషయాలపై అభిప్రాయాలు తెలుపుకోవడం జరుగుతుంది. ఈ రెండూకూడా శాంతియుత ప్రయోజనాల సాధనకే వినియోగించబడగలవని ఉభయదేశాలు అంగీకరించాయి. సాంకేతికార్యాలు పరస్పరం వాడుకుంటారు. త్వరలో ఈ ఒప్పందంపై సంతకాలు న్యూఢిల్లీలో జరుగుతాయి.

మొదటి ఒప్పందం ప్రకారం భారజలం ఉత్పత్తి వినియోగానికు సంబంధించిన విజ్ఞానం పరస్పరం తెలియజేసుకుంటాయి. కెనడియన్ రియాక్టరు నమూనా తదితర వివరాలను కెనడియన్ అణుశక్తి సంఘం తెలియజేస్తుంది.

ఈ ఒప్పందం ఎనిమిదేండ్లపాటు అమలులో వుంటుంది. కాని ఉభయుల సమ్మతిపై పొడిగించవచ్చు. ఒప్పందం ప్రారంభ సంవత్సరాలలో కెనడా ఏ సమాచారాన్నయినా భారత్‌కు వాణిజ్యపరులకు సరఫరాచేస్తుంది. దానికి ఖర్చు లేదు. పైగా ఆ సహాయం కొలంబో సభకానికి వెలుపల వుంటుంది.

గుంటూరు జిల్లాలో రెండవ పంటకు నీటిసప్లయి

బాపట్ల, తెనాలి, రేపల్లె తాలూకాలలో 67 వేల ఎకరాలలో వరి, పత్తిపంటలకు

(స్వకీయ విలేఖరి)

తెనాలి, నవంబరు 14: గుంటూరుజిల్లాలో తెనాలి, రేపల్లె, బాపట్ల తాలూకాలలోని 67 వేలఎకరాలలోవరి, పత్తి రెండవ పంటకు నీటి సప్లయి జరుగుతుంది.

మొన్నను ఇక్కడజరిగిన ఈ మూడు తాలూకాల రైతులసభలో జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి ఈ విషయం ప్రకటించారు. ఈ సప్లయిలో వరద దెబ్బతిన్న ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తారు.

పెక్కుమంది రైతులు, సమితుల అధ్యక్షులు, జిల్లా వ్యవసాయాధికారి, ఆర్. డి. పీలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఈ సమావేశానికి హాజరైనారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. నారాయణస్వామి, శాసన సభ్యులు శ్రీ ఇ. సుబ్బారావుకూడా పాల్గొన్నారు. మురుగు పోవడానికి శాశ్వతమైన ఏర్పాట్లు, వరద నిరోధక పథకాలు కావాలని రైతుప్రతినిధులు విజ్ఞప్తిచేశారు.

ఆ తర్వాత మిల్లర్లు, బియ్యం డీలర్ల సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏర్పాటుచేసి, అహారధాన్యాల ధరలు పెరగకుండా నివారించడంలో సహకారానికి విజ్ఞప్తిచేశారు.

మద్రాస్, నవంబరు 16 : దీపావళికి టపాకాయలు కాల్చడములో నగరం వివిధ ప్రాంతాల్లోను 22 మంది గాయపడ్డారు. లండులో ఇద్దరిని ఆస్పత్రిలోవుంచి చికిత్స చేస్తున్నారు. మిగిలినవారికి చికిత్సచేసి పంపారు.

ప్రకటించాలని మిల్లర్లు విజ్ఞప్తిచేశారు.

తూర్పుగోదావరిలో

కాకినాడ నవంబర్ 14: గత కొన్ని రోజులుగా పెరిగిపోతున్న ధాన్యంధరలను అరికట్టడానికిగాను, నిర్ణీతమైన రేటుకంటె లాభంతోధాన్యాల విక్రయాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. కాకినాడ పెద్దాపురం, రాజమండ్రి అమలాపురం తాలూకాల మిల్లర్లను, చిల్లర వర్తకులను రెవెన్యూ డివిజన్ ఆఫీసరు సమావేశపరచి నిర్ణీతమైన ధరలను స్థిరపరచారు. ఈధరలకు ఈ ప్రతినిధులు అంగీకరించారు. ఈ వర్తకులు పరస్పరం వాడుకుంటారు. త్వరలో ఈ ఒప్పందంపై సంతకాలు న్యూఢిల్లీలో జరుగుతాయి.

మొదటి ఒప్పందం ప్రకారం భారజలం ఉత్పత్తి వినియోగానికు సంబంధించిన విజ్ఞానం పరస్పరం తెలియజేసుకుంటాయి. కెనడియన్ రియాక్టరు నమూనా తదితర వివరాలను కెనడియన్ అణుశక్తి సంఘం తెలియజేస్తుంది.

ఈ ఒప్పందం ఎనిమిదేండ్లపాటు అమలులో వుంటుంది. కాని ఉభయుల సమ్మతిపై పొడిగించవచ్చు. ఒప్పందం ప్రారంభ సంవత్సరాలలో కెనడా ఏ సమాచారాన్నయినా భారత్‌కు వాణిజ్యపరులకు సరఫరాచేస్తుంది. దానికి ఖర్చు లేదు. పైగా ఆ సహాయం కొలంబో సభకానికి వెలుపల వుంటుంది.

జయంతి ట్యూటోరియల్ కాలేజి

నెం. 48, హారిస్‌రోడ్, పురుసవాక్కం, మద్రాసు-2.

Phone: 84773 :: Grams: "JAYCOLLEGE"

జయంతి కాలేజిలో జయం నిశ్చయం

గత సెషన్లలో అతులిత ఫలితం

అనేకమంది డిస్టింక్షన్లత

వెరిష్కోవా శాంతి కాంక్ష

నగరస్వాగతసభలో ప్రసంగం

మద్రాసు, నవంబరు 16: "దీపావళి పర్వసమయంలో మీ నగరంలో వుండి, మీ పండుగ వేడుకలను చూస్తూ స్వాగత సన్మానాలను అందుకోగలిగి నందుకు ఎంతోసంతోషిస్తున్నాము. మద్రాసు ప్రభుత్వం, నగరపౌరులు మావట్ల చూపిన ఆదరాభిమానాలకు మా కృతజ్ఞత తెలుపుతున్నాము" అని సోవియట్ వ్యోమగాములకు నిన్న సాయంత్రం అశోకా హోటల్లో నగర సంఘం ఏర్పాటుచేసిన సన్మాన సభలో శ్రీమతి వెరిష్కోవా నికోలయేవ్ ప్రసంగించింది. సభకు రాష్ట్ర శాసనపరిషత్తు అధ్యక్షుడు డా॥ పి. వి. చెరియన్ అధ్యక్షత వహించారు. శాసనసభాపతి శ్రీ చెల్లపాండ్యన్, మేయర్ కుచేలర్ ఇతర నగర ప్రముఖులు దాదాపు 400 మంది హాజరైనారు.

రష్యా సాంకేతికశాస్త్ర రంగాలలో బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించిందనీ, అంతరిక్ష విజయసాధనలో దాని కృషి అద్భుతమైనదనీ ఈ విజయాలన్నీ ప్రపంచ సంక్షేభానికి గాక ప్రపంచ శాంతి పరిరక్షణకే సహాయపడాలనీ సదాభ్యుడు డా. చెరియన్ తమ పరిచయ ప్రసంగంలో అన్నారు. ప్రపంచ శాంతిరక్షణలో రష్యాబాధ్యత గురుతరమైనదని కూడా ఉద్ఘోషించారు.

శ్రీమతి వెరిష్కోవా సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తూ "అంతరిక్ష పరిభ్రమణం సాగిస్తున్నసమయంలో అంతవిస్తృత చిన్నదైనీలివర్ణంలో బహు సుందరమైనదిగా కనిపించిన ఈ భూగోళంమీద నివసించే దేశదేశాల ప్రజలు తమ సంకుచితమైన దేశీయ సరిహద్దులను, రాజకీయ స్పర్ధలను పాటించక కుటుంబంగా మెలగగలిగితే ఎంత బాగుంటుందోకదా అనిపించింది; ఈ రోజు మీకు దీపావళి: బాణాసంచాపేల్చి పండుగ వేడుకలు చేసుకుంటున్నారు. ఇలాగే ప్రపంచమంతా భయంకర యుద్ధభేరీల మ్రోతలను కట్టిపెట్టి శాంతికాంతులను విరజిమ్మే చక్కని బాణాసంచాను మాత్రమే మ్రోగించాలి" అన్నారు.

ఈ సన్మానసభకు ముగ్గురు వ్యోమగాములు (వెరిష్కోవా, అమెభర్త నికొలాయెవ్, బైకొవ్స్కీ) బైకొవ్స్కీపత్ని, సోయెట్ రాయబారి వెరికోవ్, ఆయనపత్ని హాజరైనారు.

శ్రీమతి వెరిష్కోవా చక్కని నిజాయితీగల కంచిపట్టుచీర, పట్టురవిక ధరించింది; శ్రీమతి వాలెంటినా బైకోవ్స్కీ అందమైన ఎర్రరంగు పట్టుచీరపట్టుచొక్కాధరించింది. ఇద్దరూ ముఖాలకు తిలకం దిద్దుకున్నారు. చేతులకు గాజులు వేసుకున్నారు. వ్యోమగాములు నికొలయేవ్, బైకొవ్స్కీలు జరీలంచుఖద్దరుధోవతుల మీదపట్టు బాబ్బులు, జరీ అంచు ఉత్తరీయాలు ధరించి పాశ్చాత్య దక్షిణ భారతీయులుగా కనిపించారు.

మద్రాసు నగరసంఘం కార్యదర్శి శ్రీ వరదప్ప వ్యోమగాముల ప్రసంగాలకు సముచిత రీతిని సమాధానం చెప్పారు. సంఘం అధ్యక్షుడు శ్రీ కృష్ణస్వామినాయుడు అభివందనలతో సభ ముగిసింది.

రాజస్థాన్‌కు మద్రాస్ నర్తకులు

మద్రాస్, నవంబర్ 16: భారత ప్రభుత్వమువారి అంతరాష్ట్ర సైజ్ఞానిక బృంద పర్యటన కార్యక్రమంక్రింద ఏజీపూరు రామయ్యపిళ్లై భరతనాట్య కళాకేంద్రమునకు చెందిన 25 మంది కళాకారులు నేడు బయలుదేరి రాజస్థాన్ వెళ్ళారు. జైపూర్, జోధ్‌పూర్, ఒకపీరులలో ప్రదర్శనములుచేసి డిసెంబరు 2 కు తిరిగివస్తారు.

రష్యన్ వ్యోమగాములు శుక్రవారం మహాబలిపురం సందర్శించారు. అక్కడ శ్రీమతి వెరిష్కోవా ఒక వానరానికి బత్తాయిపండుతొన ఇస్తున్న దృశ్యం.

కాశ్మీర్‌పై పాక్ ప్రసక్తి ఉద్రిక్తత పెంచేందుకే

భద్రతామండలి అధ్యక్షునికి భారత్ లేఖ: ఐక్య ప్రకటన న్యాయవిహితమేనని సమర్థన

న్యూఢిల్లీ, నవంబరు 16: "పదే పదే సమితిలో దర్శించి దరిద్ర కాశ్మీరు సమస్యను తిరిగి ప్రస్తావించేదిగా పాకిస్తాన్‌కు లేదని, దురాక్రమణదారుగా తప్ప పాకిస్తానికు లక్కడ మరే విధమైన హక్కు లేదని సమితిలోని భారత ప్రతినిధి శ్రీ చక్రవర్తి భద్రతా మండలి అధ్యక్షునికి వ్రాసిన లేఖలో స్పష్టం చేశారు.

పాకిస్తాను కాశ్మీర్ ప్రజల్ని తేలడంలో ఉద్దేశ్యం ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతను రెచ్చగొట్టడమేనని కూడా ఆయన హెచ్చరించారు.

[ఈ లేఖలో ముఖ్యాంశాలను ఇదివరకే ప్రచురించాం.—సం.]

శ్రీ చక్రవర్తి తమలేఖలో ఇంకా ఇలా వ్రాశారు: భద్రతా మండలిలోనూ, ఐక్యరాజ్య సమితిసర్వసభ్యసమావేశంలోనూ కూలంకషంగా చర్చించబడిన కాశ్మీర్‌సమస్యనుమళ్ళీ లేవెత్తిన చడానికిపాకిస్తాన్ ఐక్యరాజ్యసమితిలోని శాశ్వత ప్రతినిధి ప్రయత్నించారు, 1958, 59 లో ఈ నివేదనాన్ని లేఖద్వారా పాకిస్తాన్ ప్రస్తావించేడింది. ఈ లేఖకు భారత్ ఇచ్చిన సమాధానంలో, కాశ్మీర్‌లో పాకిస్తాన్‌కు ఏమాత్రం హక్కులేదని, భారత్ అంతరంగిక వ్యవహారాలలో కల్పించుకోడానికి ప్రయత్నిస్తున్నదని స్పష్టంగా సూచన చేశాం. జమ్మూ కాశ్మీర్‌కు 4 స్థానాలు ప్రత్యేకించాం భారత రాజ్యాంగ నిర్మాణ సభ నిర్ణయించినప్పుడు 1949 లో పాకిస్తాన్ సమితి సంస్థానాధిక్యేషణ తెలిపిఉంది. అయితే, న్యాయశాస్త్ర రీత్యా భారతప్రభుత్వం తీసుకున్న చర్యలను అధిక్షేపించడానికి వీలులేదని సమితి ఈ సంఘం అప్పట్లో ఇచ్చిన జవాబును జ్ఞాపకం చేయదలచాను. సమితిసంఘం ఈరకమైన అభిప్రాయం వెల్లడించినప్పటికీ, ఈ విషయంలో పాకిస్తాన్ ఇంకా ఆందోళన పొగిస్తున్నదీ అంటే, భారతప్రభుత్వం పనిగట్టుగలిగినంతవరకు, ఏదోవిధంగా ప్రచారాన్ని ముమ్మరంచేసి ఉభయదేశాలమధ్య ఉద్రిక్తత సృష్టించాలనే పాకిస్తాన్ ఉద్దేశ్యం; చైనాతో కుమ్మక్కుకాయి అనని చెప్పడమేకూడా స్పష్టం. చైనా జమ్మూ కాశ్మీర్ ప్రదేశాలనుస్థిరపరచు ఉద్దేశ్యంతో దురాక్రమణ జరిపిన మరోదేశం."

బక్షీ గులాంమహ్మద్ ఇటీవలిదాకా జమ్మూ కాశ్మీర్ ప్రధానమంత్రి; ఆయన చేసిన ప్రకటనలో న్యాయశాస్త్రరీత్యాగాని, రాజ్యాంగ చట్టంప్రకారంగాని తప్పనట్లు వలసిందేమీలేదు. భారతరాజ్యాంగంలోని నిషేధనిబంధనప్రకారం బక్షీకి ఇటువంటి ప్రకటనచేసే హక్కుఉన్నది. జమ్మూ కాశ్మీర్ భారతయూనియన్‌లో అంతర్భాగంగా ఉన్న రాష్ట్రంలో జరిగిన దురాక్రమణదారుగా తప్ప పాకిస్తాన్‌కు అక్కడ ఏహక్కూ లేదు.

భద్రతా మండలిలో భారతప్రతినిధులు, పదే పదే చెప్పినట్లు, సమితిలోని శాశ్వతప్రతినిధి మండలి అధ్యక్షునికి వ్రాసిన అనేక లేఖలలో పేర్కొన్నట్లు న్యాయశాస్త్రరీత్యా భారత్‌కు ఉన్న ఈ హక్కే 1948లో సమితి కాశ్మీర్ వ్యవహారాలసంఘం తీర్మానాలకు ప్రాతిపదిక, ఆ ఉపసంఘం అధ్యక్షుడు భారతప్రధానమంత్రికి ఇచ్చిన హామీలు కూడా ఇందుకు ఆధారం."

"ఈతీర్మానాలో ఒక్కటైనా పాకిస్తాన్ ప్రభుత్వం అమలుపరచలేదు. అక్కడ తన దురాక్రమణను సాగిస్తూ, కాజేసిన భూభాగాన్ని సుస్థిరంచేసుకోవడమేగాక, ఈ మధ్యనే కాశ్మీర్‌లో భారతయూనియన్‌కు చెందిన 2000 చదరపుమైళ్ల భూభాగాన్ని చైనాకు ధారాదత్తంచేసింది. ఈ చర్యసమితి తీర్మానాలకు విరుద్ధం."

పాకిస్తాన్ శాశ్వతప్రతినిధి తన లేఖలోచేసిన ఆరోపణలకు సమాధానంగా ప్రత్యారోపణలు చేయాలని నా సంకల్పంగాదు. అయితే ఆయన లేఖలోని మూడవపేరాలో షేక్‌అబ్దుల్లా గురించిన ప్రసక్తిని ఉదహరించక తప్పదు. షేక్‌అబ్దుల్లాపై బహిరంగంగా కోర్టులో విచారణ జరుగుతోంది. భారతదేశంనుంచిగాని, విదేశాలనుంచిగాని తన ఇష్టంవచ్చిన న్యాయవాదిని నియమించుకునే సంపూర్ణమైన స్వేచ్ఛ ఆయనకు ఉంది. కాని పాకిస్తాన్‌లో పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంది. ఖాన్ బుల్ ఖాన్‌ను, ఇతర రాజకీయ ఖైదీలను మామూలు న్యాయశాస్త్ర విధుల ప్రకారం విచారణ జరపగలరా అని పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో ప్రతిపక్షాలవారే సవాల్ చేశారు.

ఈ ఏడాది రు 11 కోట్ల స్విస్‌ఫ్రాంకుల విడుదల

సీలేరు ప్రాజక్టు సామగ్రి కొనుగోలు

జురిచ్, నవంబర్ 15: విద్యుచ్ఛక్తి సిమ్మగి, పెట్టుబడి సరకులు కొనుగోలుకు 11 కోట్ల స్విస్‌ఫ్రాంకులను విడుదల చేయడానికి స్విస్ ప్రభుత్వం అంగీకరించింది. ఈ మధ్య [illegible] ప్రతిపాదనలు ప్రవేశపెట్టింది. ఒకటి సమితులలో నిర్మాణమయ్యే జలవిద్యుత్ ప్రాజక్టులకు పీటిన వాడుకూరు. ఇతరవి ఫ్యాక్టరీలకు టర్బో ఆల్టర్నేటర్లు, ముద్రణయంత్రాలు వస్త్రాలు అవుతాయి. వస్త్ర పరిశ్రమ ఆధునికీకరణకు కూడా ఈ డబ్బు వినియోగించబడుతుంది. భారత కరెన్సీలో వీటి మొత్తం విలువ రు.660 లక్షలు. అప్పటికే రెండవ వాయిదాక్రింద చెల్లించేది రు 395 లక్షలు. ఇది సీలేరు ప్రాజక్టుకు జలవిద్యుత్ సామగ్రి కొనుగోలుకు, యంత్రపరికరాల పరిశ్రమ తాలూకు సామగ్రి కొనుగోలుకు, కేరళలో ఎరువుల కర్మాగార విస్తరణ వినియోగిస్తారు.

బొంబాయిలో నీటి ఎద్దడి

బొంబాయి, నవంబర్ 15: బొంబాయి చుట్టుప్రక్కల మంచినీటి కరువు ఏర్పడింది. నిన్న ఒకరోజు లంతా చుట్టుప్రక్కల మంచి నీటి ఎద్దడిని అనుభవిస్తున్నప్పటికీ పట్టించి వారు "ఏనీద్యా" అన్న నినాదాలతో కార్పొరేషన్‌వద్దకు ఊరేగింపుగా వెళ్ళారు.

ఇందులో స్త్రీలు అధికంగా పాల్గొన్నారు. కొంతమంది లల్లులు ఎనపిల్లలతో గూడా వచ్చారు. పిరిలో అధికులు బి శేశ్వరి, అంధేరి మొదలైన పేటలకు చెందినవాళ్ళు.

ఈమధ్య బొంబాయి మేయరును మాలవ్‌లో స్త్రీలు చుట్టుముట్టి మా ప్రాంతానికి మంచినీటి సౌకర్యాలు కల్పించు అని గల్లంతు చేశారు. అక్కడనుంచి ఆయన పోలీసురక్షణతో బయటపడవలసి వచ్చింది.

విదేశీ ఋణభారంవల్ల అభివృద్ధికి ప్రతిబంధకం

కొలంబోరాజ్యాల స్థితి: బాంకాక్ సభ సమాప్తి: అధికార ప్రకటన

బాంకాక్, నవంబరు 15: కొలంబో పథకంలో చేరివున్న బహు ఆసియా రాజ్యాలఅభివృద్ధి ఆదేశాలు విదేశాలలో పెంచుకుంటున్న ఋణభారంవల్ల దెబ్బతింటున్నట్టు బాంకాక్‌లో జరిగిన మంత్రుల స్థాయి సమావేశం అనంతరం వెలువడిన అధికార ప్రకటనలో వెల్లడి చేయబడింది.

"ఇందులో కొన్ని దేశాలస్థితి సరి అధ్వాన్నంగా వుంది. ఆ దేశాలకు ఈ ఋణభారం పెరిగిపోయి, ఇంకా అప్పులుచేసి బండీ నడిపించుకోగల స్థితిగూడా దాటిపోయింది. ఇట్లా ఆ దేశాల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకుతీవ్రప్రతిబంధకం ఏర్పడుతున్నది" అని ఆ ప్రకటనలో వుంది.

ఈ ప్రకటనలో ఇంకా ఇట్లా వుంది: "ఈ దేశాలలో కొన్నిదేశాలు తాము సంపాయించుకున్న విదేశీద్రవ్యాన్ని, తమ అభివృద్ధికొరకు, విదేశాలలో చేసిన ఋణాలు తీర్చడానికే ఉపయోగించుకోవలసి వస్తున్నది.

"కొలంబోపథకం రాజ్యాలలో వ్యవసాయరంగంలో అభివృద్ధి పరమ మందంగా సాగుతోంది. ఆ రంగం అభివృద్ధికి ఏదురు తిరుగుతోంది.

"జరిగిన పది సంవత్సరాలలోను ఈ రంగంలో సాలుకు 5% చొప్పున అభివృద్ధి కన్పిస్తున్నా, జనాభా పెరిగిపోతూ వున్నందువల్ల ఆ అభివృద్ధి అభివృద్ధి కాకుండా పోతోంది. సాధించిన అభివృద్ధిలో 2/3 వంతులు ఈ కొత్త జనాభాయే హరించి వేస్తున్నది.

"అయితే పరిశ్రమలరంగంలో మాత్రం ఈ దేశాలు చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించగలిగాయి. సాలుకు 8 శాతం చొప్పున ఈ రంగంలో అభివృద్ధి కన్పిస్తున్నది.

"అభివృద్ధి చెందివున్న రాజ్యాలు ఈ రాజ్యాలకు అనేకవిధాలుగా సహాయం చెయ్యవచ్చు. ముఖ్యంగా ఈ రాజ్యాల వ్యాపారాభివృద్ధికి తోడ్పడవచ్చు. టారిఫ్ సుంకాలు, దిగుమతి కోటాలపై నిర్బంధాలు, మొదలైన వాటిని సడలించి ఈ రాజ్యాలకు మేలుచేకూర్చవచ్చు. ఈ నిర్బంధాలు మూలంగా బడుగుదేశాలలో అభివృద్ధి కృషి దెబ్బతింటున్నది.

"అభివృద్ధి పనులకు వ్యయం అధికం అవుతూ వున్నందువల్ల, ధరలపై, ఈ రాజ్యాలలో అదుపు తప్పిపోతోంది. ఈ ఖర్చును తట్టుకోడానికి ఈ పథకం తాలూకు రాజ్యాలు లోటుదారీ ద్రవ్యవిధానాలను అనుసరించవలసి వస్తున్నది. ఇందువల్ల ధరలుపెరుగుతున్నాయి పాడుపు పద్ధతులు సరిగ్గా అమలుజరక్క పోతున్నందువల్ల, ప్రభుత్వం ఆదాయానికి మించి ఖర్చు జరుగుతున్నందువల్ల గూడా ధరలు అదుపు తప్పిపోతున్నాయి."

మద్రాస్, నవంబర్ 15: స్వతంత్ర పార్టీ, మద్రాసు జిల్లా సంఘం ప్రాంతీయరుయం. రత్నస్వామి అధ్యక్షతన సమావేశమై రాజాజీ 85 వ జన్మదినోత్సవమును వైభవంగా జరపాలని నిశ్చయించారు. ఉత్సవాలు డిసెంబరు 8 నుండి ప్రారంభమౌతాయి ఈ సందర్భములో డేరాయాల్లో, సమీపంలో, చర్చలలో ప్రత్యేకపూజలు, బహిరంగసభలు జరుగుతాయి.

శాంతిమార్గానికి వస్తే చైనాతో సఖ్యం

అమెరికా అధ్యక్షుడు కెనడీ సూచన

వాషింగ్టన్, నవంబరు 16: ఇతర దేశాలతో శాంతంగా జీవించటమే తన అభిలాష అని చైనా సూచిస్తే, ఆ దేశంవల్ల అమెరికా విధానాలు పునరాలోచించబడతాయని అధ్యక్షుడు కెనడీ అన్నారు.

పత్రికా ప్రతినిధులతో గోష్ఠిలో, కమ్యూనిస్టు చైనావల్ల శత్రుత్వమే అవలంబించాలన్న విధానమేమీలేదనికూడా శ్రీ కెనడీ అన్నారు. ఆ దేశం అనుసరించే విధానాన్నిబట్టి దీనితో వర్తకానికి ఇప్పుడు అమెరికా ఇష్టపడటం లేదనికూడా అన్నారు.

రష్యాలో అమెరికా అచార్యుడు ఫ్రెడ్ బర్నూజాడ్ ఎరెస్కు 'అనవసరం' అనవలసినదియం' అని అధ్యక్షుడు విమర్శించారు. ఆయనకు ఏరకమైన రహస్య సమాచార సేకరణతోనూ ఎటువంటి సంబంధమూ లేదనీ ఇటువంటివి జరుగుతూవుంటే ఉభయ దేశాలూ సాంస్కృతిక విజ్ఞానశాస్త్రరంగంలో ఆశిస్తున్న అన్యోన్యతా సహకారమూ అసాధ్యమవుతుందనీ శ్రీ కెనడీ అన్నారు.

ఇతర దేశాలకు సహాయార్థం కోరిన మొత్తాలకు కాంగ్రెస్ కోతపెట్టినందువల్ల విదేశాంగ విధాన లక్ష్యాలను సాధించే సామర్థ్యం పరిమితమైపోయిందని. ఇతర దేశాలకు సహాయం అనేది విదేశాంగ విధానంలో ఒక అంగమని శ్రీ కెనడీ అన్నారు.

అమెరికా విదేశీ సహాయంలో కోత

82 కోట్ల డాలర్లు: బిల్లుకు సెనెట్ ఆమోదం

వాషింగ్టన్, నవంబర్ 15: 370 కోట్ల 23 లక్షల 65 వేల డాలర్ల విదేశీ సహాయం బిల్లును నేడు అమెరికా సెనెట్ ఆమోదించింది. అమెరికా అధ్యక్షుడు కోరిన మొత్తంలో 82 కోట్ల 70 లక్షలు ఇక్కడ కోతపడింది ప్రభుత్వం విదేశీ సహాయానికిగాను 452కోట్ల 96 లక్షల 15 వేల డాలర్లు అవసరమని కోరింది.

ప్రజాప్రతినిధులసభ ఈ బిల్లులో ఇంతకంటే ఎక్కువ కోతకోసి, సహాయం 350 కోట్ల 20 లక్షల 75 వేల డాలర్లను మించరాదని తీర్మానించివుంది.

ఇప్పుడు ఇటు సెనెట్ ఇటు ప్రజాప్రతినిధులసభ ఆమోదించిన ఆ బిల్లు ఉభయ ప్రతినిధుల సమావేశముందు వుంచబడుతాయి. అందులో ఈ తేడాలు పరిష్కారం కావచ్చు.

ఆల్-ఇండియా రేడియో వేదపఠనం

ఆలిండియా రేడియో ఆలోచన సిన్హా వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 15: ఆకాశవాణిలో వేదపఠనాన్ని ప్రవేశపెట్టడాన్ని గూర్చి అఖిల భారతరేడియో ఆలోచిస్తున్నదని కేంద్ర విమానాలశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడు వెల్లడి చేశారు.

శ్రీ రమణ మహర్షి సరస్వతి వర్ధంతి ఉత్సవంలో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు; "అఖిలభారత రేడియోవారికి వేదమంత్రాలను చదివి శ్రోతలకు నాటి అర్థాన్ని వివరించగల పండితులు లభించలేదు. ప్రస్తుతం ఆలిండియారేడియోవారు వివిధ మతగ్రంథాలనుంచి రోజూ ఒక 45 నిమిషాలపాటు పఠన కార్యక్రమం ఒకటి ప్రసారం చేయబడుతున్నది.

మూడవ ప్రణాళికలో పశుపోషణ పథకాలు

మిగిలిన వ్యవధిలో అధిక ప్రాధాన్యం

న్యూఢిల్లీ, నవంబరు 15: మూడవ ప్రణాళికలో మిగిలినకాలంలో పశుపోషణ, క్షీరక్షేత్రాల పథకాలకు అత్యంత ప్రాధాన్యాన్నిచ్చి ఆ కార్యక్రమాలను నడిపించడానికి నిశ్చయింపబడింది.

ఇంతవరకు ఈ కార్యక్రమాలు అంత బాగా అమలు జరగలేదు. అందువల్ల కేంద్రం ఈ విషయాన్ని రాష్ట్రాలదృష్టికి తెచ్చింది.

రాష్ట్రాలలో ఈ కార్యక్రమాలకు తగినట్లు ధనం కేటాయించకపోవడంచేత పని అనుకున్నట్లు జరగలేదు. ప్రణాళికలో ఈ కార్యక్రమాలకు రు 46 కోట్లు కేటాయింపబడినాయి. కాని మొదటిరెండేళ్ళలోను ఇందుకు మంజూరైన 10 కోట్ల 67 లక్షలు మాత్రమే ఈ కార్యక్రమాలక్రింద ఖర్చయింది.

రక్షణసౌధాల అవసరాలను పురస్కరించుకొని కేంద్రప్రభుత్వం అన్నిరాష్ట్రాలలో కోళ్ళ పెంపడం కేంద్రాలను వెంటనే వలసిందిగా కోరింది. పశ్చిమబెంగాల్ 2, పంజాబ్‌లో, 2, తక్కిన రాష్ట్రాలలో ఒక్కొక్కటి చొప్పున 16 కేంద్రాలను వెంటనే వలసిందిగా కోరింది. ఒక్కొక్క కేంద్రానికి రు. 6 లక్షలు 47 వేలు అవుతుంది. కాని పంజాబు, మద్రాసు మైసూరు తప్ప తక్కిన రాష్ట్రాలేవీ ఇందుకు సరిగ్గా పూనుకొని పనిచేయలేదు.

పనుచిగుళ్ల బాధలు మరియు దంతక్షయం సందర్భాలలో ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు యొక్క ఆశ్చర్యకరమైన ఫలితాలు

అయాచితమైన యోగ్యతా పత్రముల వల్ల ఋజువైనవి*

*ఈ యోగ్యతా పత్రములను బ్రాడ్‌మేనర్స్ అండ్ కం., లిమిటెడ్‌వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

నాకు వ్యక్తత కలిగినప్పటినుంచీ ఫోర్‌హన్స్ వాడుచున్నాను. క్షమించాలి, నిజంగా, నిత్యం దానిని వాడుచున్నా కలిదండ్రులనుంచి పిత్రార్జితంగా. దానిమంచి దివ్యమైన సుగుణాన్ని తెలుసుకున్నాను. పెరయుచుండే నా పళ్లను కనపరచుట నాకెంతో సరదా ఈ పలితం ముఖ్యంగా ఫోర్‌హన్స్‌ను విడువ కుండా నిరంతరం వాడుచుండుట వల్ల కలిగినదే అని నొక్కి వక్కాణించ గలను.

జె ఎమ్. కలకత్తా

మీ ఫోర్‌హన్స్ టూత్‌పేస్టునువాడుట వల్ల ఘోరమైన పనుచిగుళ్లబాధా విముక్తుడ నైతినిఅని మీకు తెలియుట నా విద్యుక్త ధర్మం అని భావించుచున్నాను. ఇప్పుడు నేను మీ ఫోర్‌హన్స్‌ను నిత్యంవాడుచున్నాను. ఇంతకుముందు నేను ఎంతో బాధ పడినటువంటి పనుచిగుళ్ల నొప్పులు, ఉబ్బిన పనుకురుపులు, అసహ్యకరమైన నోరు. ఈ అవస్థలు ఇప్పుడే మాత్రమూ లేవు అని ఎంతో సంతసముతో తెలుపుచున్నాను. భగవదనుగ్రహంవల్ల ఫోర్‌హన్స్ సర్వదా వర్ధిల్లునాక అని నా కోరిక.

హెచ్.ఆర్.ఎస్ బొంబాయి

అనేక టూత్ పేస్టులనువాడి చూచిన తరువాత నా 60 వ. ఏట, ఫోర్‌హన్స్ ఏళ్ల నుంచీ దానిని వాడుచున్నాను. పలితం. అత్యద్భుతం. నా 72 వ. ఏట దక్షిణ నడవతో నా పళ్లు గట్టిగాను ఆరోగ్య వంతంగాను వుండుటకు కారణం ఫోర్‌హన్స్ మహిమయే.

టి.ఎస్. మద్రాస్

ఫోర్‌హన్స్

ఒక దంత వైద్యునిచేత తయారు చేయబడిన టూత్ పేస్టు

సంపూర్ణ సమ్మేళనం కోసం

ఫోర్‌హన్స్

ద్విగుణచర్యగల

టూత్ బ్రష్

మీ పనుచిగుళ్లను పెల్లగా తోపే టూత్ బ్రష్ ఇది ఒక్కటే.

మీ పళ్లను శుభ్రపరచును కూడా.

Forhan's

TRADE MARK

REGISTERED

FOR THE GUMS

BRUSH YOUR TEETH WITH IT

పాలయొక్క గుణములు గలిగిన...



క్యాడ్‌బరీస్

మిల్క్ చాక్‌లెట్

మిఠాయిని మించినది... ఆహారము!

CFY-7 TEL

Printed and Published for Nageswara Rao Estates (Private Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad

Phone: Madras 22244 & 21747 Hyderabad42703.